# నివాళులు





63వ సంవత్సరపు ప్రచురణ

# గానకళ

సంగీత మాసపత్రిక

అంతర్జాతీయ సంగీత మాసపత్రిక

సంపుటి - 63 | ఆక్టోబర్ - నవంబర్ 2024 | సంచిక - 5 - 6













63వ సంవత్సరపు ప్రచురణ

# గానకళ

అంతర్జాతీయ సంగీత మాసపత్రిక

వ్యవస్థాపకులు **కీ||శే|| మునుగంటి శ్రీరామమూర్తి**

గౌరవ సంపాదకులు **డా|| శ్రీమాన్ కొమాండూరి శేషాద్రి**

సంపాదకుడు **మునుగంటి వెంకట్రావు**

30-1-29, రంగయ్యనాయుడువీధి, కాకినాడ - 533001, సెల్ : 9441488721

సహాయ సంపాదకులు

**శ్రీ వాసా గోపీనాధరావు**
విశ్రాంత ప్రిన్సిపాల్, సంగీత నృత్యకళాశాల, హైదరాబాద్

**శ్రీ కె.వి. బ్రహ్మానందం**
విశ్రాంతాచార్యులు, ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల, విజయవాడ

**శ్రీ మండలీక సీతారాఘవరావు**, చెన్నై

**శ్రీ జయంతి సత్యనారాయణ శాస్త్రి**, కాకినాడ

సంపుటి - 63 | అక్టోబర్ - నవంబర్ 2024 | సంచిక - 5-6

**సంపాదకవర్గం :**

శ్రీ మల్లాది సూరిబాబు
శ్రీ పి.వి.ఎస్. శేషయ్యశాస్త్రి
డా॥ శ్రీమతి ద్వారం వి.జె.లక్ష్మి
డా॥ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం
డా॥ ఎమ్. పురుషోత్తమాచార్య
శ్రీ కె.ఎస్.ఆర్. బాలకృష్ణ శాస్త్రి
శ్రీ జొన్నలగడ్డ సూర్య ఈశ్వర ప్రసాద్
శ్రీ విష్ణుభట్ల శ్రీరామ చంద్రమూర్తి
విజయనగరం కుమారి డి. వర్ధని
డా॥ ఆర్. మాధురి దేవి
శ్రీ ఎమ్. వి. సింహాచల శాస్త్రి భాగవతార్
శ్రీ ఇ.వి.కృష్ణమాచార్యులు

**సారధ్య సంఘం :**

శ్రీ ఎం.ఎస్. శ్రీనివాస్
శ్రీ ఎన్.వి. రమణ
శ్రీ బి. మారుతీ రఘురామ్
శ్రీ ఎమ్. అచ్యుత రామయ్య
శ్రీమతి నూలి వెంకట లక్ష్మిదేవి, M.A.,M.A.,M.A.
శ్రీమతి వై. రమాప్రభ, M.A., (Music)
శ్రీమతి ప్రభల రాజేశ్వరి
శ్రీమతి ఎమ్.వై. శేషురాణి, గుంటూరు

## ఈ సంచికలో....

| | | | పేజీలలో |
|---|---|---|---|
| 1. | మనసులో మాట | - | 4 |
| 2. | గతానికి స్వగతం | - శ్రీ మల్లాది సూరిబాబు | 5 |
| 3. | నేను గతంలో వ్రాసుకున్న నాలుగు మాటలు.. | - శ్రీ మోదుమూడి సుధాకర్ | 7 |
| 4. | ఆన్లైన్ కతలు-వెతలు | - శ్రీ కె. సద్గురు చరణ్ | 10 |
| 5. | ఫిడేలు నాయుడుగారు | - శ్రీ యనమండ్ర వేంకట కృష్ణయ్య | 12 |
| 6. | A Varnam on Chachchatputa Talam | - Smt. Vaishnavi Vishnubhatla | 22 |
| 7. | Journey with a 'HERO' | - Sri Patri Satish Kumar | 25 |
| 8. | A Philatelic Tribute to Music | - Cdr G. Sriramarao | 27 |
| 9. | సంగీత సభల కార్యకలాపములు | - 'విహారి' | 34 |
| 10. | కృతిరత్నావళి -5 | | 58 |
| 11. | సంగీత పోటీల వివరాలు | | 59 |

## ముఖచిత్రం

1. శ్రీ కృష్ణమాచారి కళాపీఠం విజయవాడలో శ్రీమాన్ కృష్ణమాచార్యులవారి శతజయంతి సందర్భంగా సన్మానింపబడిన విద్వాన్ శ్రీ డి. శేషాచారి.
2. విశాఖ మ్యూజిక్ అకాడమీ విశాఖనుండి గానకళానిధి శ్రీ నేదునూరి కృష్ణమూర్తి స్మారక అవార్డును స్వీకరిస్తున్న విదుషి శ్రీమతి సరస్వతీ విద్యార్థి.
3. విదుషి రామవరపు విజయలక్ష్మి గ్లోబల్ మ్యూజిక్ అవార్డును 2024 సంవత్సరానికి పద్మశ్రీ డా. యల్లా వెంకటేశ్వరరావుకు సమర్పిస్తున్న విదుషి రామవరపు మాధురీ దేవి.
4. పాపనాశం శివన్ స్మారక పురస్కారం "శివన్ సాయి సెల్వన్" అందుకున్న విద్వాన్ శ్రీ సాకేత్ రామన్ - చెన్నై.
5. మైసూర్ దత్తపీఠ ఆస్థాన విదుషీమణులుగా నియామకం పొంది శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులు అందుకుంటున్న సర్వేపల్లి సోదరీమణులు డా. శ్రేయ, (డా.) రాజలక్ష్మి.
6. 6-10-2024న డా. కప్పగంతు రామకృష్ణ రచించిన హైందవ సంస్కృతి - వైజ్ఞానికత గ్రంథ ఆవిష్కరణ తిరుమలలో కార్యనిర్వహణాధికారి శ్రీ జె. శ్యామలరావు చేతుల మీదుగా జరిగింది.

Email : ganakalamagazine@yahoo.co.in కు కళాకారులు, సంస్థలు వార్తలు, ఫోటోలు పంపవచ్చు.

ganakala.in వెబ్ పేజీలో గానకళ పూర్వ సంచికలు, కొత్త సంచికలు చూడవచ్చు.

# నివాళి



## మృదంగ విద్వాన్ శ్రీ వి. కమలాకర రావు గారు..

**11 నవంబరు 2024 శివైక్యం పొందారు అని తెలియజేయడానికి..చింతిస్తున్నాము.**
**గానకళ వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియచేస్తున్నది.**

# నివాళి



## పరమ పూజ్య గురువులు శ్రీ ఆకెళ్ళ మల్లికార్జున శర్మ గారు..

**20 అక్టోబరు 2024 తెల్లవారు జామున శివైక్యం పొందారు అని తెలియజేయడానికి..**
**చింతిస్తున్నాము. గానకళ వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియచేస్తున్నది.**

మనస్సులోని మాట...

# ఆకాశం నుండి అధఃపాతాళానికి...

''బహుజన హితాయ; బహుజన సుఖాయ'' అన్నది ఆకాశవాణి ఉద్దేశ్యం అని చాలకాలం నుండి నమ్మించే ప్రయత్నం జరుగుతూనే వచ్చింది. ప్రాంతీయ భేదాలు, నిష్పత్తుల్లో తేడాలు దశాబ్దాలకాలంగా కొనసాగుతూనే వున్నాయి. చివరికి కార్యక్రమాల ఏర్పాటుకు సౌజన్యం అందించేవారి వెతుకులాటకు దిగజారింది. గతంలో గ్రేడెడ్ కళాకారులకు ఇచ్చే అవకాశాలూ ఇప్పుడు మృగ్యమయినాయి. గ్రేడింగ్‌లు ఇవ్వడంలో వ్యత్యాసాలు, ప్రాంతీయ అభిమానాలు, ఇదేం పద్ధతని ఆశ్చర్యపోయే సంఘటనలూ జరిగాయి.

అపురూపమైన, అమూల్యమైన కళారూపాలు నిక్షిప్తం కాకుండానే మాయమయ్యే- ఆర్థిక వనరుల అలభ్యత కేంద్రాలకు శాపం అయింది.

ఓ వెలుగు వెలిగిన రేడియో మొక్కుబడి ప్రసారాలకు నెలవయింది. దశాబ్దాలకాలంగా నిలయ విద్వాంసుల నియామకాలు నిలిచిపోయాయి. సంగీత కార్యక్రమాలు కనుమరుగయ్యాయి. ఓపెన్ బ్రాడ్ కాస్ట్ లు అరకొరగా ఒండు రెండు కేంద్రాలు ఒకటి రెండు చేస్తే గొప్పగా మారిపోయాయి.

కర్ణాటక సంగీతమనే అపురూప కళారూపాన్ని ఆరాధించి, స్వాధీనం చేసుకొని అదే బాసట అవుతుందనుకొన్న విద్వాంసులకు నియామకాలు లేక వెలవెల బోయే పరిస్థితి నెలకొంది.

ప్రభుత్వం నుండి ఏ స్పందనా లేకపోయింది, కనీసం క్రీగంటి చూపుకు కూడా నోచుకోని పరిస్థితి దాపురించింది. పట్టించుకొనే నాథుడు – నాయకులు కరువైపోయారు.

తెలుగు కేంద్రాలలో (ఇతర ప్రాంతాలు కూడ) ఒకరిద్దరు ఆస్థాన కళాకారులు మిగిలారు. సంబంధం లేని ఇంజనీరింగు పనులకు సాయపడుతున్నారని వినికిడి.

ప్రభుత ఏ ఉద్దేశ్యంతో వుంది – ఈ కళారూపాలన్నీ పనికిరానివనా? డబ్బు తెచ్చి పెట్టలేనివనా? ఆదాయం లేనిదానికి ఖర్చెందుకనా?

అంతర్గతంగా ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసామాన్యమైన విశ్వాసాన్ని పాదుకొలిపే అద్భుత సాధనం ''ఆకాశవాణి'' అని గుర్తించని ఈ.... తనాన్ని ఏమనాలి.

స్థానిక నాయకులకు ఇవేవీ అక్కరలేదు. ఎక్కడా గొంతెత్తి వినిపించలేదు. వారి వ్యాపకాలు వేరే.

ఇక్కడ ఓ చైతన్యపరచే కళాతరంగం పడిపోతున్నది. సంగీతం నేర్వబోమనే వాదం బలపడుతున్నది. లొల్లాయి పాటలకు పరిమిత మవుతున్నది.

వెంటనే సంబంధీకులందరూ చైతన్యపరచే కార్యక్రమాలు చేపట్టాలి. స్థానిక నాయకులకు అర్జీలు అందజేసి కనువిప్పుకు ప్రయత్నించాలి.

ఇటీవల రేడియోవారు ఎడాపెడా గ్రేడింగు లిచ్చి చేతులు దులిపేసుకొన్నారు. కళాకారులుబ్బి తబ్బిబ్బయిపోయారు.

కొసమెరుపుగా 'ఏ' గ్రేడు పొందిన విద్వాంసు లందరికీ అనుదానంగా 'ఏ' టాప్ గ్రేడులందించి ఆనందపడింది ఆకాశవాణి.

'బహుజన హితం, సుఖం' ఇదే అనుకొన్నదేమో!

వేచి చూడాలి ★

# "గతానికి స్వాగతం"



- మల్లాది సూరిబాబు
9052765490

డాక్టర్ శ్రీపాద పినాకపాణి – సంగీత కళానిధి, సంగీతోపాసకుడు. 80 వ పడిలో ఉన్న ఆయన దగ్గర కొన్ని క్షేత్రయ్య పదాలు నేర్చుకుందామని కర్నూలు వెళ్లటం ఆరంభించాను.

మా కళ్ళకు కనిపించిన సంగీత ఋషి. ఆయన సంగీతానుభవాలు సంగీతార్థులకు దిక్సూచిలా పనిచేస్తాయనటం అతిశయోక్తి కాదు. సంగీత, సాహిత్య వాతావరణం బొత్తిగా లేని కర్నూలులో స్థిరపడవలసి వచ్చింది. అరవ దేశంలో ఉన్నట్లైతే అర్ఘ్యపాద్యాదులిచ్చి నెత్తిన పెట్టుకుని ఉండేవారేమో?

రెండు దశాబ్దాల కాలంలో పినాకపాణిగారి వల్ల తెలిసిన సంగీత విషయాలన్నీ క్యాసెట్ రూపంలో భద్రపర్చుకున్నాం. డాక్టర్ గా ఆయన వృత్తికి ఏమాత్రం సంబంధం లేని ప్రవృత్తి సంగీతం. రోగులకు మందులిస్తూ రాగం పాడేవారనీ, ఆపరేషన్ చేస్తూ ఆలాపన చేసేవారనీ చెప్పుకునేవారు. He was a singing Doctor par excellence.

ప్రతి కీర్తన వెనుకనే పద్యమంతా పూస గుచ్చినట్లు చెబుతూండేవారు. మహాజ్ఞాపకం. విద్వాంసులు 'వందలాది కచేరీలు విన్న అనుభవాలు. వారు పాడిన రాగాల్లో వైవిధ్యంగా కనిపించిన సంగతులన్నీ పుస్తకంలో రాసుకునేవారు.

ముదిగొండన్ బేగడ సంగతులు; వీణ ధనమ్మాళ్– ఘనరాగ తానం, మన్నార్ గుడి వాద్య విశేషం, మహారాజపురం విశ్వనాథయ్యర్– రాగాలాపనలో సొగసులు, ఆయన పాడే క్లిష్టమైన సంగతులన్నీ ఆయన వ్రాసుకున్నారు. శ్రద్ధ, ఓపిక, పట్టుదల, సంగీతంపై వల్లమాలిన మమకారం, వాగ్గేయకారులపై పవిత్రమైన భక్తి, విశ్వాసాలన్నీ, పాణిగారిలో చూశాం. యితర విషయాలేమీ లేవు. ఉభయ కుశలోపరి లాటివి లేవు. గుమ్మంలోకి అడుగుపెట్టీ పెట్టగానే సూరిబాబు గారూ! వచ్చారా? "మహిత ప్రవృద్ధ శ్రీమతే" కీర్తన కాంభోజిలోది పాఠం చేశారా? అంటూ పలకరించేవారు. ఉదయం 9 గంటలకు కూర్చుంటే మధ్యాహ్నం 1 గంటకు లేచేవారు. ఆయనకు సంగీతమే శ్వాస –

మద్రాసు మహానగరంలో అక్కడి సంగీత వాతావరణంలో ఒక సంవత్సరం గడిపారు. వీణధనమ్మాళ్ శిష్యుడు, 'కృతి మణిమాల' కర్త రంగరామానుజయ్యంగారితో ఎంతో సన్నిహితంగా మెలిగేవారు.

అత్యంత కష్టమైన సంగతులతో కీర్తనలు

రాయటంలో ఈ యిద్దరూ సిద్ధహస్తులే.

ముఖ్యంగా నవావరణ, నవగ్రహకృతులు ముఖ్యమైనవి. సంక్లిష్టమైన సంగతులను పాణిగారు గాన యోగ్యంగా మార్చారు.

**అనుభవాలు, జ్ఞాపకాలు :**

వెనకటి తరంలోని సంగీత విద్వాంసుల గానం విన్న అనుభవంతో వివిధ గాయకులు పాడే విధానంలోని మెళుకువలన్నీ సునిశితమైన పరిశీలనతో అవగాహన చేసుకున్న పాణిగారు 'కర్నూలు వెళ్లిన రోజుల్లో జరిపిన సంగీత సమావేశాల్లో' ఎన్నెన్ని విషయాలు చెప్పేవారో! అరియకుడి పాటలోని గమకం, ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్ లోని మెత్తదనం, ఆయన నెరవుపాడే విధానం, ధనమ్మాళ్ వైదుష్యం, ఒకటేమిటి? ఒక దాని వెంట మరో విషయం వచ్చేస్తూండేది. అడగటమే ఆలశ్యం.

కళ్ళకు కట్టినట్లు చెబుతోంటే విస్తుబోతూ పిల్లల నేనూ వినేవారం. తిరుమల తిరుపతి దేవస్థానం వారు పూనుకుని, సుమారు వెయ్యికి పైగా మూర్తిత్రయం వారి రచనలు నొటేషన్ తో 'సంగీత సౌరభం' పేరుగా నాలుగు వాల్యూమ్ ల్లో వెలువర్చారు.

అప్పుడాయన వయస్సు 70 కి పైనే. నోటేషన్ (స్వరలిపి) డి.టి.పి. చేయటం అందరి వల్లా కాదు. తప్పొప్పులు దిద్దటం కూడా ఆయనే స్వయంగా ఓపికతో చేసేవారు. స్వయంగా చూశాను. విద్వాంసులకూ, విద్యార్థులకూ ఈ వేళ ఎన్నో కీర్తనలు (నొటేషన్ చూసి పాడగలిగేవారికి) ఆ పుస్తకాలన్నీ లభ్యంగా ఉన్నాయి. సంగీత త్రిమూర్తుల రచనలతో బాటు ప్రసిద్ధమైన జావళీలు, పదాలు, తిరుప్పగళ్ లు కూడా యిందులో స్వరపరచడం విశేషం.

కీర్తనకు ఆధారం స్వరం. కానీ ఉన్నది ఉన్నట్లుగా స్వరం పాడినప్పుడే కీర్తన వినేందుకు వీలుగా ఉంటుంది. తాళంతో స్వరాన్ని (కీర్తన పాడినట్లుగా) పాడగలిగితే చాలు సులభంగా కొత్త కీర్తన నేర్చుకుని పాడగలరు. స్వరానికీ సాహిత్యానికీ గల సమన్వయం తెలియాలి. స్వరం జోలికి వెళ్ళని వారికి, రాగసౌందర్యం తెలియదు. పొడి పొడి స్వరాలు కాదు. అనుస్వరంతో కూడిన స్వరమే అసలైన స్వరం. పాణిగారికి స్వరజ్ఞానం అలవడటానికి కారణం ఆయన ఆది గురువు లక్ష్మణరావే. ప్రసిద్ధుల కచేరీలకు స్వయంగా పాణిగారిని వెంటబెట్టుకుని వెళ్ళి వినేవారు. అంతేకాదు తెలియని కొత్తకీర్తన చెవిన బడితే చాలు. మరునాడు ఆ విద్వాంసుడు బస చేసిన హోటల్ కు వెళ్ళి 'అయ్యా! రాత్రి మీరుపాడిన కీర్తన చాలా బాగుంది. మా శిష్యుడు విని స్వరం వ్రాసుకొని నేర్చుకుని పాడతాడు. ఒక్కసారి పాడగలరా? అని అడిగే వారట. అటువంటి గురువు లేరీరోజు. ఆసక్తి, భక్తి విశ్వాసాలున్న శిష్యులేరీ? విద్వాంసులైనంత మాత్రాన అందరికీ అన్ని కీర్తనలూ తెలియాలని లేదు. కానీ కొత్తవి నేర్చుకోవాలనే జిజ్ఞాస కలిగి అడిగితే చెప్పని వాడుండడు. కిటికీలూ తలుపులూ మూసుకుంటే, బయటక గాలికి ఆస్కారమేదీ?

తరువాయి పేజి నెం. 7

సుధా తరంగమ్

# నేను గతంలో వ్రాసుకున్న నాలుగు మాటలు..



- మోదుమూడి సుధాకర్

9885183988. విజయవాడ

అప్పుడే పదేళ్లయిపోయిందా? మనలను ఆ మంద్ర మధుర మాండొలిన్ సామ్రాట్టు వదలి!.. విధికి ఎంత నిర్దయ? నిజానికి శ్రీనివాస్ సంగీతానికి మరణం లేదు. అతనెప్పుడూ సంగీతప్రియుల మనసులలో చిరంజీవే!! ఆ నాదమూర్తికి నీరాజనం!

నేను గతంలో వ్రాసుకున్న నాలుగు మాటలు..

'ఇంట గెలిచి రచ్చ గెలవమని' సామెత.. అయితే అది, తెలుగునాట పుట్టిన, మా శాస్త్రీయ

6 వ పేజీ తరువాయి...

అడగక పోతే అమ్మ అయినా పెట్టదు. విద్యకూడా అంతే. అర్థిస్తేనే జ్ఞానం. అడక్కపోతే అజ్ఞానమే. అందుకే తెలిసితే మోక్షము, తెలియకుంటే బంధము అంటాడు అన్నమయ్య.

ఉత్తి పుణ్యాన, ఊరికే పేరొస్తుందా?

విజయవాడ సత్యనారాయణ పురంలోని దుర్గి వారి వీధిలో నేదునూరి కృష్ణమూర్తి గారుండేవారు. నేదునూరి గారి సాధనా పద్ధతి ఎంతో విశేషం. ఒక్కరోజు కూడా బద్ధకించకుండా పాడటమే ఆయన దిన చర్యలోని తప్పనిసరి విషయం.

తరుచు నన్ను రమ్మని పిలిచేవారు. విజయవాడ నుండి రిటైరై విశాఖపట్నం వెళ్ళడానికి 5, 6 మాసాలకు ముందు చాలాసార్లు వెళ్ళి కొన్ని కీర్తనలు నేర్చుకున్నాను. 'కల్యాణి లో బిరాన వరాలిచ్చిబ్రోవుము, కాంభోజి లో మరిమరి వచ్చునా మానవ జన్మము, తుంగా తీర విరాజం. 'యదుకుల కాంభోజిలో' లలితేమాంపాహి, (చెయ్యూర్ చెంగల్వరాయశాస్త్రి కీర్తన). భైరవి, అఠాణ యిలా ఎన్నో రాగాల్లో కీర్తనలు పాఠం చేశాం. చిత్రమేమంటే కొత్తకీర్తనైనా, పాతదే అయినా మనసుకు బాగా పట్టేంతవరకూ మొహమాటం లేకుండా ఒకటికి రెండుసార్లు, పాడిన సంగతులే అనుభవించిపాడుతూ గమక సౌందర్యాన్ని అనుభవిస్తూ సాధన చేయటం నాకు ఆశ్చర్యం కలిగించేది. కర్ణాటక సంగీతం, ఖచ్చితంగా మనసుకు పట్టి, విజయవంతంగా పాడి మెప్పించాలంటే దగ్గర దారులంటూ లేవు. నిజాయితీతో నిక్కచ్చిగా, నిర్మల భక్తి విశ్వాసాలతో కూర్చుని చేసే సాధన ఒక్కటే దారి. అలా తంబురా శృతి మాధుర్యం అనుభవిస్తూ యిద్దరం పాడుతోంటే సమయం తెలిసేది కాదు.

శని, ఆదివారాల్లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1.30 వరకూ సాగేది. సాధన పూర్తై లేచి, పక్కనే సత్యనారాయణ పురంలో ఫ్రెష్ గా కూరగాయలు తీసుకుని యింటికి వెళ్ళేవాడిని.

సంగీత కళాకారుల విషయంలో తారుమారు అయిన సందర్భాలే ఎక్కువ. ఇక్కడ పుట్టిన ప్రతిభావంతులు అనేకమంది ఇక్కడ ఆదరణ కరవై, తమిళనాడు వలస వెళ్ళి, పేరు తెచ్చుకున్న తరువాత, మనవాళ్లు వారిని పిలిచి, గౌరవించడం చూస్తూ ఉంటాం.



అందుకు ఒక ఉదాహరణ వివరిస్తాను..

అది పాలకొల్లు పట్టణం... వీధిలో దేదీప్యమానమైన దీపకాంతులతో ఒక పెళ్లిబృందం ఊరేగింపుగా వస్తోంది. పట్టుచీరెలు, వంటినిండా నగలతో ఆడవారు, సూటూబూటూ ధరించి మగవారూ నడుస్తుండగా, పూలరథంలా అలంకరించబడిన విదేశీకారు వెనకగా వారిని అనుసరిస్తోంది.అందులో నూతన వధూవరులున్నారు.

వీటన్నిటికన్నా ముందు సాగుతున్న ఒక టాపులేని మినీవ్యాను జనాన్ని విశేషంగా ఆకర్షిస్తోంది. శ్రవణానందంగా సినీగీతాలను అలవోకగా ఎలక్ట్రిక్ మేండలిన్ వాద్యంపై పలికిస్తున్న ఒక ఎనిమిదేళ్ల పిల్లాడిని వింతగా చూస్తున్నారు జనం. వ్యానులో నిలబడి,మెడలో తగిలించుకొన్న మేండొలిన్ పై ఆ పిల్లవాడి చేతివేళ్లు వేగంగా కదులుతూ, అందరికీ తెలిసిన హుషారైన కొత్త సినిమా పాటల్ని యధాతథంగా వినిపిస్తున్నాయి.

ఆ పిల్లవాడు,భవిషత్తులో సంగీత ప్రపంచంలో ఒక చరిత్ర సృష్టించబోతున్నాడని అక్కడ ఎవరికీ తెలియదు. అతను మదరాసు వెళ్లి ఉండకపోతే, నేర్చుకొన్న కొద్ది సంగీతం మరచిపోయి, ఇప్పటికీ అలాగే పెళ్లి ఊరేగింపులలో సినిమా పాటలకే పరిమితమయేవాడేమో!

ఆ పిల్లవాడెవరో మీరు ఈ పాటికి ఊహించే ఉంటారు. 'పద్మశ్రీ' (ఉప్పలపు) మాండొలిన్ శ్రీనివాస్. అతని తండ్రి సత్యనారాయణ గారు, గురువు సుబ్బరాజు గారు చిరంజీవి శ్రీనివాస్ లోని ప్రతిభను చూసి, అతనిని గొప్ప సంగీత విద్వాంసుణ్ణి చేయాలనే పట్టుదలతో, మదరాసు తీసుకువెళ్ళారు. ఆర్థికంగా చాలా సామాన్యులు కావటంచేత, అక్కడ వారెన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్నారు. శ్రీనివాస్ తనకు లభించిన ప్రతి కచేరీనీ ఒక సువర్ణావకాశంగా మలచుకొని, పెద్ద విద్వాంసులనాశ్రయించి, విద్యను పెంచుకున్నాడు. ఏకసంథాగ్రాహి కావటంచేత, అనితరసాధ్యమైన విద్వత్తు అతనిని వరించింది. అనతి కాలంలోనే శ్రీనివాస్ పేరు దేశమంతా మారుమ్రోగిపోయింది.

★★★

అది 1983 వ సంవత్సరం.పాలకొల్లు పట్టణంలోని ఒక సంగీత సభవారు,జగద్విఖ్యాతి గాంచిన తమ ఊరి ఆణిముత్యం శ్రీనివాస్ ను 'మేండొలిన్ సామ్రాట్' బిరుదుతో సత్కరించ దలిచి, మదరాసు వెళ్లి,శ్రీనివాస్ ను కలిశారు.14 ఏళ్లకే,రోజూ కచేరీలతో ఖాళీ లేకుండా ఉన్నాడు చిరంజీవి శ్రీనివాస్.ఎలాగో ఫిబ్రవరి 6వ తేదీని ఖరారు చేసుకున్నారు.

ఆరోజు రానేవచ్చింది.. జనంతో హాలు కిటకిటలాడింది పాలకొల్లులో. ఆ సభవారు రాష్ట్రస్థాయిలో ఏటా నిర్వహించే పోటీలలో ప్రథమ బహుమతి అందుకొన్న నేను, ఆనాటి కార్యక్రమానికి ప్రత్యక్ష సాక్షిని.

సన్మానానంతరం, శ్రీనివాస్ కచేరీ ప్రారంభం అయింది.విలంబగతిలో కాంభోజి అటతాళ వర్ణం ప్రారంభించి, అనుభవజ్ఞులైన సహకారవాద్య విద్వాంసుల అనుసరణతో, గమక ప్రధానంగా పూర్వ, ఉత్తరాంగాలను, రెండు కాలాలలోనూ హృద్యంగా పలికించాడు. అక్కడి శ్రోతలనుండి పెద్ద స్పందన రాలేదు. మరొక అంశం తరువాత, ప్రధాన రాగాలాపన ప్రారంభించాడు శ్రీనివాస్. సభలో రణగొణధ్వనులు ప్రారంభమయ్యాయి. వేదికపై కళాకారులు తమ ప్రదర్శనపై ఏకాగ్రత కోల్పోతున్నారు.

ఇంతలో సభానిర్వాహకుడు వేదికనెక్కి,శ్రీనివాస్ చెవిలో 'జనమంతా రాగం తానం పల్లవి అడుగుతున్నారు.అది వాయించమని' చెప్పాడు. మదరాసు నుండి వచ్చిన శ్రీనివాస్ ముఖం ఒక్క క్షణం ఆనందంతో వెలిగి, వెంటనే 'తను ఉన్నది తెలుగు నేలమీద' అని గుర్తు రాగానే వాడిపోయింది. ఈ శ్రోతలకు, సభవారికి కావలసింది నిజం రాగం తానం పల్లవి కాదని, 'శంకరాభరణం' సినిమాలోని 'రాగం తానం పల్లవి' అనే పాట అని అర్థమయింది.సినిమా పాటలు వాయించడం మానేశానని చెప్పినా,శ్రీనివాస్ ను అతి చిన్నతనం నుండీ ఎరిగిన సభానిర్వాహకుడు చనువుతో వత్తిడి చేశాడు ఆ పాట వాయించమని.

ఇక చేసేదిలేక, అయిష్టంగానే తలవంచుకొని, మొక్కుబడిగా ఆ పాట వాయించాడు చిరంజీవి శ్రీనివాస్. జనం నిశ్శబ్దంగా,శ్రద్ధగా విని, మారుమ్రోగే హర్షధ్వానాలిచ్చారు.మరిన్ని సినిమా పాటలు జనం అడిగే లోపే, మంగళంతో కచేరీ ముగించాడు చిరంజీవి శ్రీనివాస్.

ఆ సన్నివేశం చూసిన నాకనిపించింది..' అందుకనేనేమో! ఆనాటి నారాయణ తీర్థులవారి నుండి ఈనాటి మేండొలిన్ శ్రీనివాస్ వరకూ అందరూ తెలుగుదేశం వదలి, దక్షిణాది బాటపట్టినది'...అని.

# ఆన్లైన్ కతలు-వెతలు

– కె. సద్గురు చరణ్
9110363418

కరోనా మహమ్మారి ప్రపంచాన్ని అతలాకుతలం చేసినా సంగీత రంగం మాత్రం సాంకేతికతను అందిపుచ్చుకుని, భౌగోళిక పరిమితులనధిగమించి మరీ పూర్వం కంటే విస్తృతంగా సంగీతప్రియులను అలరించింది. ఆన్లైన్ కచేరీలు యువతకు అమితమైన అవకాశాలను, ప్రోత్సాహాన్ని అందించాయి. ఏ ఊర్లో కచేరీ జరిగినా ప్రపంచంలోని ఏ మూలనుంచైనా వినగలిగే అవకాశం కలిగింది. కళాకారులకు మునుపటి కన్నా ఎక్కువ ప్రచారం లభించింది. ఆన్లైన్ పోటీలు కూడా మొదలై జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో అభ్యర్థులు గుమ్మం దాటకుండా పాల్గొనే అవకాశం కలిగింది. అంతర్జాతీయ స్థాయి కళాకారులచే ఆన్లైన్ వర్క్ షాపులు మొదలయ్యాయి. లాక్ డౌన్ వలన, తర్వాత కూడా పాఠశాలలకు, కళాశాలలకు చాలాకాలం సెలవులు ఇవ్వడం వలన ఒకప్పటి కంటే సంగీత విద్యార్థులకు బాగా నేర్చుకుని, ఎక్కువ సమయం సాధన చేసుకునే అవకాశం లభించింది. వెరసి, కోవిడ్ మొదలైనప్పటి నుంచి ఇప్పటికీ కూడా కచేరీలు, పాఠాలు, వర్క్ షాప్లు, సెమినార్లు, పరీక్షలు, పోటీలు – సమస్తానికి 'ఆన్లైన్' అనే పదం ముందుకు వచ్చి చేరింది. సమయం, ఖర్చు చాలా ఆదా అయ్యాయి.

కరోనా కొంచెం తగ్గుముఖం పట్టాక సంగీత సభలు తమ కార్యకలాపాలను తిరిగి మొదలుపెట్టినా చాలా మంది ప్రేక్షకులు కచేరీలకు రావడానికి జంకుతుండేవారు. దాంతో కరోనా సమయంలో ప్రాచుర్యంలోకి వచ్చిన 'లైవ్ స్ట్రీమింగ్'ని సభలు కొనసాగించాయి. దీని వల్ల అపరిమితమైన ప్రయోజనాలు, కొన్ని దుష్పరిణామాలు కూడా వచ్చాయి.

'అబ్బా– ఈ ట్రాఫిక్ అంత దూరం వెళ్ళాలా, టైం వేస్ట్ – లైవ్ వస్తోంది కదా, ఇంట్లో కూర్చుని టి.వి. లో చూద్దాంలే' అని ఊళ్లో ఉన్నవాళ్లు కూడా కచేరీలకు వెళ్ళడం తగ్గించేశారు. అనేక కారణాల వలన ఇంట్లో కూర్చుని కచేరీలు వినడంలో ఒక ఏకాగ్రత, స్థిరత్వం ఉండవు. ముఖ్యంగా విద్యార్థులు లైవ్ కచేరీలు వినడం వలన ఒనగూరే అనేక ప్రయోజనాలను కోల్పోతున్నారు. ఎదురుగా ప్రేక్షకులు ఎక్కువమంది లేకపోవడం వలన కళాకారులకు ఉత్సాహం, ప్రోత్సాహం తగ్గిపోతున్నాయి. విజయవాడలో ఈరోజు కచేరీ చేసిన కళాకారుడు మర్నాడు విశాఖపట్నం వెళ్తే 'నిన్ననే విజయవాడ లైవ్ విన్నాం కదా, మళ్లీ ఏం వింటాంలే' అని కొంతమంది కచేరీలకు రావడం మానేస్తున్నారు. లైవ్ స్ట్రీమింగ్ అయిన కచేరీలు తర్వాత కూడా సేవ్ అయి భద్రంగా ఉండడం వలన ఇంట్లో వినేటప్పుడు కూడా శ్రద్ధగా వినట్లేదు. మళ్లీ రివైండ్ చేసి వినొచ్చులే అనే ధీమా పెరిగింది.

ఈ లైవ్ స్ట్రీమింగులు, వీడియో రికార్డింగుల వలన విద్వాంసులకు కలిగే మరొక రకమైన ఇబ్బందులను కూడా తెలుసుకోవాలి. కొన్నాళ్లపాటు మెదడుకు పని పెట్టి, ఎంతో సాధన చేసి సిద్ధం చేసుకున్న పల్లవులను, ప్రస్తారాలను, ముక్తాయులను కనీసం రెండు మూడు

ఊళ్లల్లో కూడా ప్రదర్శించడానికి అవకాశం లేకుండా పోతోంది. ఒక్కసారి కచేరీ లైవ్లో ఇవన్నీ వెళ్ళి, అన్ని ఊళ్లలోని శ్రోతలు వినేసిన తర్వాత మరొక ఊర్లో పాడితే 'అవే కీర్తనలు, పల్లవులు, ముక్తాయిలు – కొత్తదనం లేద'ంటారు. ఇలాంటి అనేక కారణాల వలన చాలామంది పెద్ద కళాకారులు లైవ్ స్ట్రీమింగ్కి ఒప్పుకోవట్లేదు. కచేరీలు లైవ్ ఇవ్వడమా, వద్దా, రికార్డ్ చేసి తర్వాత యూట్యూబ్లోకో, ఫేస్బుక్లోకో అప్లోడ్ చేయడమా అనే అంశంపై ఏకాభిప్రాయం కుదరడం చాలా కష్టం. కానీ చాలామంది సభా నిర్వాహకులు ముఖ్యంగా మహా నగరాలలో భౌతిక దూరాలనధిగమించడానికి లైవ్ స్ట్రీమింగ్ వైపే మొగ్గు చూపిస్తున్నారు.

ఈ లైవ్ స్ట్రీమింగ్లలో, వీడియో రికార్డింగ్ లలో సహకార వాద్య విద్వాంసుల ఇబ్బందులను కూడా కొన్నింటిని తెలుసుకోవాలి.

ఒకసారి నేనో ఆధ్యాత్మిక సమావేశంలో కచేరీకి వెళ్లాను. ఆరోజు వీడియోగ్రాఫర్ మహాశయుడు ఫ్రేమ్ గాయకుని పై సెట్ చేసి వెళ్లిపోయాడు. దాన్ని నిర్వాహకులు గమనించలేదు. చివరకు లయవిన్యాసంలో కూడా గాయకుడు మాత్రమే తాళం వేస్తూ కనిపించాడు. కచేరీ మొదలవక ముందే నేను లైవ్ చూడమని అందరికీ లింక్ షేర్ చేశాను. లైవ్ ఆన్ చేసిన నా మిత్రులు చాలా నిరాశ పడ్డారు. చివరకు లయవిన్యాసంలో కూడా గాయకుణ్ణి మాత్రమే చూసి అంతా అవాక్కయ్యారు. తర్వాత విషయం తెలుసుకున్న నాకు నవ్వాలో, ఏడవాలో తెలియలేదు.

శాస్త్రీయ సంగీతం, కచేరీలు అంటే బొత్తిగా అవగాహన లేని వీడియోగ్రాఫర్లను కెమెరా ముందు కూర్చోబెట్టడం వలన జరిగే దుష్పరిణామాలివి. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు, సభలు, సమావేశాలకు మాత్రమే వీడియో తీసే అలవాటున్నవారు కచేరీలలో ప్రధాన కళాకారులపైనే ఫోకస్ చేస్తారు. సంగీత కచేరీలలో సహకార వాద్యాలకు ఉండే ప్రాముఖ్యత గురించి వారికి తెలియదు. దీనికి వారిని తప్పుబట్టలేం. కళాకారులు, సభా నిర్వాహకులే వారిని ఎడ్యుకేట్ చెయ్యాలి. కచేరీలో కృతి పాడేటప్పుడు ఫ్రేమ్ ఎలా సెట్ చేయాలో, రాగాలాపన చేసేటప్పుడు ఫ్రేమ్లో ఎవరెవరిని చూపించాలో, లయవిన్యాసంలో ఎప్పుడు, ఏ వాద్యాలను, ఎలా చూపించాలో వివరంగా బోధపరచాలి. లయ విన్యాసంలో చివర మృదంగం, ఘటం, కంజీరా, మోర్సింగ్ కళాకారులు తగ్గింపులు వాయించేటప్పుడు ఒకరి నుంచి మరొకరికి ఫోకస్ వెంటవెంటనే మార్చాలి లేదా ఎక్కువ కెమెరాలను వాడి స్ప్లిట్ స్క్రీన్లో చూపించాలి. ఏదీ కుదరకపోతే అందరినీ కలిపి ఒకే ఫ్రేమ్లో ఉంచాలి. లయవాద్య విద్వాంసులు చిక్కటి నడకలతో ఉధృతంగా వాయించేటప్పుడు చేతి వేళ్ళను మాత్రం జూమ్ చేసి చూపించాలి. లయ విన్యాసం వీడియో తీసేటప్పుడు ఫ్రేమ్ తాళాన్ని కూడా చూపించాలి.

ఏ కళాకారుడు వీడియో తీయించుకుంటే వారిని మాత్రమే ఫ్రేమ్లో ఉంచుకోవడం అనేది సంకుచిత మనస్తత్వాన్ని తెలియజేస్తుంది. ఒక కచేరీ విజయవంతమవ్వాలంటే వేదికపైనున్న కళాకారులందరికీ సమానమైన బాధ్యత, పాత్ర ఉంటాయని గుర్తుపెట్టుకోవాలి. స్ట్రీమింగ్లో అందరినీ చూపిస్తే ప్రేక్షకులు ఎవరికి కావలసినట్లు వారు తమ మస్తిష్కంలో ఫ్రేమ్ను సెట్ చేసుకుంటారు. ఆన్లైన్ అయినా ఆఫ్లైన్ అయినా ప్రేక్షకుని మైండ్ ఫ్రేమ్లో స్థానం సంపాదించుకోగలగడం అనేది ఒక కళాకారుని ప్రజ్ఞకి అసలైన గీటురాయి. ★

# 'గాంధర్వ యోగి', 'సంగీత రత్నాకరుడు' ఫిడేలు నాయుడుగారు



యనమండ్ర వేంకట కృష్ణయ్య
సెల్ 9849986679

1893 నవంబర్ 8వ తేదీ అమావాస్య నాడు దేశమంతా దీపావళి సంబరాలు జరుపుకుంటున్న రోజున బెంగుళూరులో ఒక జ్యోతి ఆవిర్భవించి ఓ గంధర్వుడు మానవునిగా జన్మించాడు. అతడు ఒక ధ్రువతార అని ఎవరూ ఎరుగరు. బాల్యం విద్యాభ్యాసం ఇత్యాది విషయాలు కూడా ఆ వ్యక్తి విషయంలో చాలా సామాన్యంగా ఉన్నట్లు చరిత్ర ధృవీకరించింది. కానీ ఆ వ్యక్తి ఒక నివురుగప్పిన నిప్పు అప్పుడు. కాలం అనే గాలికి కప్పిన నివురు ఎగిరిపోతూ ఆ వ్యక్తిలో ఉన్న జ్యోతిని ప్రకాశింపచేసినది. ఆ వామనుడు ఇంతింతై త్రివిక్రముడై ముల్లోకాలను కొలిచినాడు. సూర్యుడై ప్రతాపం చూపినాడు, చంద్రుడై అమృతాన్ని పంచిపెట్టినాడు. ఆ వామనుడే ద్వారం వెంకటస్వామినాయుడు గారు.



వీరి తండ్రి, తాతగారు వృత్తి రీత్యా మిలిటరీ వృత్తిలో ఉన్నప్పటికీ గొప్ప వాయులీన విద్వాంసులు, రామభక్తి, సంగీతాసక్తి కలిగినవారు. అటువంటి కుటుంబంలో జన్మించిన నాయుడుగారికి ఖచ్చితమైన లయ జ్ఞానము, గతి తప్పని క్రమశిక్షణ జన్మతః సంక్రమించాయి. ప్రాథమిక విద్యాభ్యాసంలో ఉన్న సమయంలో తండ్రి బెంగుళూరు నుండి ఖాసింకోటకు (అనకాపల్లి దగ్గర) మకాం మార్చారు. కొన్ని సంఘటనలు కొంతమంది వ్యక్తుల జీవన రూపురేఖలను మారుస్తాయి అన్నది నానుడి. నాయుడుగారి విషయంలో కూడా సరిగ్గా ఇదే జరిగింది. ఆయన ఒకటవ ఫారం చదువుతున్నరోజుల్లో కొన్ని సంఘటనలు జరిగాయి. దృష్టి లోపం వల్ల క్లాసులో నల్ల పలకము (బ్లాక్ బోర్డు) మీద రాసింది చూసి చదువలేక పోయినందుకు ఆయనను ఉపాధ్యాయుడు కఠినంగా శిక్షించారు. నాయుడుగారు ఆ విషయాన్ని అమ్మగారి దగ్గర మొరపెట్టుకున్నారు. అది విన్న తాతగారు బడి మాన్పిస్తే, అన్న వెంకటకృష్ణయ్య ఇంటి వద్ద సంగీత పాఠాలు చెప్పడం మొదలుపెట్టారు. తండ్రిగారితో పాటు చిన్నప్పటినుంచీ భజన

పాటలు పాడుతూ, అన్నగారి ఫిడేలు వాద్యం ఆసక్తితో వింటూ సంగీతంలో అభిరుచి పెంచుకున్న నాయుడుగారు ప్రాథమిక శిక్షణ ప్రమేయం లేకుండానే అద్వితీయమైన కఠోర సాధనతో కృషిని మొదలుపెట్టారు. అన్నగారు నందిగాన వెంకన్న పంతులు, తుమరాడ సంగమేశ్వరశాస్త్రి గారి వద్ద వయోలిన్ విద్య అభ్యసించారు. అన్నగారు వయోలిన్ పై అభ్యాస సంగీతమంతా లెస్సగా నాయుడుగారికి నేర్పి, సోదరుని వారి గురువుల వద్దకు తీసుకొని వెళ్లి వయోలిన్ ప్రాక్టీస్ చేయించేవారు. ప్రముఖ విద్వాంసుల కచేరీలకు కాకినాడ, మద్రాసు వంటి ప్రదేశములకు కూడా తీసుకుని వెళ్లి, సంగీతం వినిపించి తమ్ముని వృద్ధిలోకి తీసుకు వచ్చిన మహామనీషి. అన్నగారిచ్చిన ప్రోత్సాహం అందుకుని నాయుడుగారు తిరుచినాపల్లి గోవిందస్వామి పిళ్ళైగారి వయోలిన్ వాదనను, తుమరాడ సంగమేశ్వరశాస్త్రి, వీణా ధనమ్మాళ్ గార్ల వీణావాదనము పలు పర్యాయములు విని వారి వాయిద్యములలో ఉన్న విశేషములు, మర్మములు గ్రహించి తన వయోలిన్ వాదనంలో జతకూర్చి విశిష్టమైన బాణీని రూపొందించుకున్నారు. దీపావళి నాడు పుట్టిన నాయుడుగారు తమ విద్యను దేదీప్యమానంగా ప్రకాశింప చేసుకొని, తమ కంటికీ ఇంటికీ వెలుగు తెచ్చి వారుకూడా వెలుగులోనికి వచ్చారు.


యుక్త వయస్సులో ఉన్న నాయుడుగారు సుమారు 1914 సంవత్సరం ప్రాంతంలో విశాఖపట్నంలో ఒక కార్యక్రమంలో శ్రావ్యమైన వాయులీన కచేరీ చేస్తుంటే వారి సంగీత వైదుష్యానికి మెచ్చుకొని మారేపల్లి రామచంద్రశాస్త్రి గారు అనే రసజ్ఞుడు, కవి ఒక బంగారపు ఉంగరాన్ని నాయుడుగారి వేలికి తొడుగుతూ "ఫిడేలు నాయుడు" అని నామకరణం చేశారు. నాటినుంచీ ఆ పేరు చరిత్రలో స్థిరంగా ఉండిపోయింది. పాశ్చాత్యులతో పాటు వారి సంగీతం కూడా మన దేశంలో ప్రవేశించింది. వారి బ్యాండు మెట్లూ, జంత్రవాద్యాలూ మన సంగీతవేత్తలని ఆకర్షించాయి. కర్ణాటక సంగీత త్రిమూర్తులలో ఒకరైన ముత్తుస్వామి దీక్షితులవారు ఇంగ్లీష్ నోట్ స్వరాలతో కృతులు రచిస్తే వారి సోదరుడు బాలుస్వామి దీక్షితులవారు ప్రప్రథమంగా మన సంగీతానికి ఫిడేలు వాయిద్యాన్ని ఉపయోగించారు. నాటి నుంచి నేటి దాకా శాస్త్రీయ సంగీతంలో ఎందరెందరో ఆ ఫిడేలు వాయిద్యాన్ని చేతపట్టినా భారతావనిలో ఒకే ఒక్కరికి 'ఫిడేలు నాయుడుగారు' అనే పేరు లభించడటం ఆంధ్రులకు గర్వకారణం. ఫిడేలు వాయిద్యం కోసం నాయుడు గారు జన్మించారని లోకులు తలపోయడంలో ఆశ్చర్యంలేదు. వారి జీవితమంతా వాయులీనానికే అంకితమైంది. పుట్టుకతోనే వచ్చిన దృష్టి మాంద్యమనే లోటు నాయుడుగారి జీవితంలో మరేలోటు లేకుండా చేసింది. ఈ వైకల్యమే వారి వైదుష్య వికాసనానికి కారణమైంది. ఒక దురదృష్టం మరొక అదృష్టమునకు దారితీసి ఫిడేలు వాదనలో 'ద్వారం నాయుడుగారి బాణీగా' జాతి ఖ్యాతిని పొందుటకు అంకురార్పణ జరిగింది. తాను నేర్చి, ఏర్పరచుకొన్న బాణీ సుస్థిరమయ్యేటందుకు ప్రతీ రోజు సుమారు ఏడు గంటల పాటు పదకొండు సంవత్సరములు

కఠోరమైన క్రమశిక్షణ, దీక్షతో గతి తప్పకుండా సాధకం చేసి ప్రఖ్యాత వయోలిన్ విద్వాంసుడుగా కచేరీలు చేస్తుండేవారు. వంశపారంపర్యంగా వచ్చిన మిలిటరీ మనస్తత్వపు లక్షణాలు కావలసిన మానసిక ధైర్యాన్ని, పట్టుదలను ఇచ్చాయి. పరిస్తుతుల్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ యుద్ధంలో పోరాడే సైనికునిలా జీవితరంగంలో ముందుకు దూసుకుని వెళ్లడమేగాని వెనక్కు అడుగువెయ్యని గొప్ప వ్యక్తి నాయుడుగారు. వారి వేషం నిరాడంబరం – మనస్సు సాగర గంభీరం. క్రమశిక్షణతో మెలిగి కాలం విలువ, వ్యక్తుల, వస్తువుల విలువలు తెలిసిన వారు కూడా.

అప్పటికి దక్షిణ దేశంలో సంగీత కళాశాలలు లేవు. విద్యలకు నిలయమైన విజయనగరంలో 1919లో ప్రప్రధమ సంగీత కళాశాలను మహారాజావారు స్థాపించి 'హరికథా పితామహ' శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు గారిని మొదటి ప్రిన్సిపాల్ గా నియమించారు. అప్పటికే నాయుడుగారు చాలా ప్రాంతములలో తమ వాయులీన విద్యను ప్రదర్శించి శ్రోతల మన్ననలు పొందుతూ ఉన్నారు. అయినప్పటికీ సంగీత కళాశాలలో చేరి మరింత ఉన్నత విద్యను అభ్యసించాలనేది వారి అభిలాష. కళాశాల ప్రారంభోత్సవం నాడు మహారాజావారి, నారాయణదాసుగారి మరియు ఇతర ప్రముఖుల సమక్షంలో నాయుడుగారు కచేరి చేయడంతోపాటు రాజావారి కోటలో కూడా రెండు మూడు కచ్చేరీలు చేసి తన కళను ప్రదర్శించారు. వీరి ప్రతిభను గుర్తించిన రాజావారు, దాసుగారు నాయుడుగారిని విద్యార్థిగా గాక నేరుగా వయోలిన్ అధ్యాపకులుగా నియమించారు. సుమారు మూడు పుష్కరాల పాటు అనగా పదిహేనేళ్లు అధ్యాపకునిగా, (నారాయణదాసుగారు ప్రిన్సిపాల్ గా పదవీ విరమణ చేసిన అనంతరం) ప్రధానాచార్యుడుగా బాధ్యతలు చేపట్టి మరో పద్దెనిమిది సంవత్సరాలు సంగీత విద్యకు ఉత్కృష్ట సేవలను అందించారు. కళాశాలలో అధ్యాపకులుగా ఉన్న రోజుల్లో కూడా వారు విద్యార్థిలాగా నిరంతర సాధన చేసేవారు. రోజూ లెక్కలేనన్ని త్రిస్థాయిలు వాయించేవారు. చలికాలంలో సాధన పూర్తి చేసేసరికి చెమటతో కూర్చున్నంత మేర తడిసిపోయేదట. వయోలిన్ వాయిద్యం కూడా టైపు, షార్ట్ హ్యాండ్ లాంటిదని వారి అభిప్రాయం. నాలుగు రోజులు మానేస్తే ఆ రెండూ స్వాధీనంలో ఉండవు. అందుకే నిత్య సాధన అనేవారు. నాయుడుగారి దినచర్య సంగీతజ్ఞులకు ఆదర్శప్రాయంగా ఉండేది. వారి దైనందిన కార్యక్రమాలు ఒక పద్ధతిగా ప్రతీరోజు సాగిపోవలసిందే. కచేరీలు ఉన్న రోజుల్లో, ప్రయాణాలు, విశ్రాంతి రోజుల్లో కొద్దిగా మార్పులు తప్ప – ఉదయం 7 గంటల వార్తలు మొదలు రేడియోలో వార్తలు, కర్ణాటక, హిందుస్తానీ, పాశ్చాత్య సంగీతాలు ఏవైనా సరే – టైమ్ ప్రకారం వినడం, మధ్య ఉదయ వేళలో త్రిస్థాయి సాధన, సంగీత కాలేజిలో ప్రధానాచార్యులుగా విధులు, సీనియర్ విద్యార్థులకు పల్లవి క్లాసులు, రాత్రి 8.30 నుండి రెండు మూడు గంటలసేపు సంగీత కచేరీ మాదిరిగా సాధన చెయ్యడం, భోజనానంతరం చుట్ట కాలుస్తూ ఆనందాన్నను భవించడం – స్థూలంగా ఇదీ వారి దినచర్య. ఆదర్శప్రాయమైన

వయోలిన్ వాదనం ప్రతీరోజు చెవిని పడుతూ ఉండాలని, అదీ సాధనే అని వారి అభిమతం. ఒకానొక సందర్భంలో అన్న వెంకటకృష్ణయ్య తమ్ముడిని అమృత్సర్ లో ఉన్న ప్రఖ్యాత నేత్రవైద్యుని వద్దకు తీసుకువెళ్లాలని తలపెట్టారు. కానీ నాయుడుగారు దానికి అంగీకరించలేదు. కారణమేమని ప్రశ్నించగా "సంగీతానికి మనోనేత్రం అవసరం. బాహ్య నేత్రాలు నాకు లేకపోవడం నుంచి నా మనోనేత్రాన్ని నేను వికసించేటట్లుగా చేసుకోగలిగాను. నా సంగీతం కూడా పరిపక్వదశకు వస్తోంది . మన సంగీతం ఏకత్వాన్ని సూచిస్తుంది. అందుకే ఇది ఏకస్వర సంగీతం. దీనికి తపస్సు అవసరం. కన్నులు ఉండడంవల్ల చూపులు బుద్ధికి చాంచల్యాన్ని కలిగిస్తాయి. ఏ వైద్యుడైన నాకిప్పుడు కన్నులు ప్రసాదిస్తే నా మనోనేత్రం భగ్నమై నా సంగీతానికి ముప్పు రావచ్చు. అందుచేత నా సంగీతంకోసం నేను నా బాహ్యనేత్రాలను సంపర్పించుకోదలచు కున్నాను" అని అన్నారు నాయుడుగారు.

కచేరీలు మొదలుపెట్టాక అచిరకాలంలోనే నాయుడుగారు 1927లో మద్రాసులో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో కూడా కచేరీ చేసి దక్షిణాది విద్వాంసుల, శ్రోతల మనస్సులను ఆకట్టుకున్నారు. ఆ రోజులలో దక్షిణాది విద్వాంసులలో వయోలిన్ వాయిద్యానికి గోవిందస్వామి పిళ్ళై గారిది పెట్టింది పేరు. చాలా రోజులకు ఆ మహావిద్వాంసునికి సరియైన వారసుడుగా నాయుడుగారు దొరికారని అందరూ ఆనందించేవారు. 1929 ప్రాంతంలో దసరా ఉత్సవములలో కాకినాడ సరస్వతీ గానసభలో గోవిందస్వామి పిళ్ళై గారు వయోలిన్ కచేరి చేయవలసి ఉంది. కానీ పిళ్ళై గారు కార్యక్రమ నిర్వాహకులకు ఒక ఉత్తరం రాస్తూ "అనారోగ్యం కారణంగా నేను ఈ సారి మీ సభలో కచేరీ చేయుటకు రాలేకపోతున్నానని, మీ ఆంధ్రదేశములో వెంకటస్వామినాయుడు అనే వయోలిన్ విద్వాంసుడు ఉన్నాడని, అతని సామర్ధ్యమును మీరు శంకించ నవరసములేదని, నా కచేరీకి బదులుగా మీరు నాయుడుగారి కచేరి పెట్టుకోవాల్సిందిగా సిఫార్సు చేశారు". శ్రోతలందరి కరతాళ ధ్వనుల మధ్య ఆనాడు నాయుడుగారి కచేరీ జయప్రదంగా జరగడం; నాటి నుండి వారి సోలో కచేరీలు, సహకార వాద్య కచేరీలు దేశము నలుమూలల జరుగుతూ వారి కీర్తిప్రతిష్టలు మరింత పెంచాయి.



శ్రీ సరస్వతీ గానసభ, కాకినాడ.
1929
స్థలము:-సరస్వతీభవనములో

7—10—29 సోమవారము 5—30 నిలకు

మ॥శ్రీ॥ ద్వారం వెంకటస్వామినాయుడుగారు ఫిడేలు
,, కో. వెంకటరాజుగారు మృదంగం

ప్రోగ్రాము.

ఘనరాగపంచకం

కీర్తనలు—

| | |
|---|---|
| మీనాక్షి | పూర్వీకల్యాణి |
| దినమణివంశ | హరికాంభోజి |
| నేమొరబెట్టితే | తోడి |
| స్వరరాగసుధా | శంకరాభరణం |
| మోక్షముగలదా | సారమతి |
| అనుపమగుణాంబుధి | అఠాణా |
| నుతజనపరిపాల | సింహేంద్రమధ్యమం |
| జానకీరమణ | శుద్ధసీమంతిని |
| రాగం, తానం, పల్లవి | కళ్యాణి |

పదము, జావళి, తిల్లాన, కావడిచిందు,
రాగమాలిక, ఇంగ్లీషుట్యూన్సు,
మంగళం

చాగంటి సూరయ్య,
సెక్రెటరీ.

వేరేవారి వాద్యంలో లేని గొప్పతనం ఆయన వాద్యంలో ఉందని అందరూ గుర్తించారు. అయన వయోలిన్ వాయిస్తే పంచదశ గమకాలు వినిపిస్తూ అందులో రవ్వ, పొడి ప్రత్యేకంగా శ్రావ్యంగా ఉంటాయి. ఎవరి వాద్యంలో వినపడని నాదశుద్ధి నాయుడుగారి వాద్యంలో వినపడుతుంది. నాయుడుగారు కర్ణాటక బాణీలో వయోలిన్ వాద్యవిద్యకు సింహద్వారం వంటివారు. ఏ వ్యక్తికైనా నిమిత్తమాత్రంగా ఒక గురువు ఉండి తీరాలి. అందుచేతనే త్యాగయ్య గారు "గురులేక ఎటువంటి గుణికి తెలియగబోదు" అంటారు. అన్న వెంకటకృష్ణయ్య చూపిన మార్గంలో అవధులు దాటి వాయులీన వాదనంలో ఉన్న మర్మములను వశపరచుకున్నారు. చాలా సందర్భాల్లో అనేవారు "నాకు ఇద్దరే గురువులు – ఒకరు మా అన్నయ్య వెంకటకృష్ణయ్య, ఇంకొకరు నా చెవి – ఇంకెవరి దగ్గరా నేను నేర్చుకోలేదు అని". తమ ప్రజ్ఞా పాటవములతో వారికి ముందుతరం వాయులీన విద్వాంసులు చూపని అనేక ప్రక్రియలు వారి వాద్యంలో చేర్చుకొన్నారు. ఫిడేలు వాద్యం చాలా బాగా వాయించే విద్వాంసులు ఎంతోమంది ఉన్నప్పటికీ వారి వాద్యంలో ఉన్న లాఘవము, నాదశుద్ధి, శృతిశుద్ధి, మాధుర్యం, సర్వతోముఖ వాద్య విధానం మొదలయినవి నాయుడుగారిని సింహాసనం మీద కూర్చోబెట్టి సార్వభౌముడన్నాయి. శుభపంతువరాళి వంటి రాగం వాయిస్తే శ్రోత తప్పనిసరిగా కంటి వెంట భాష్పాలు రాల్చవలసిందే. పెద్ద రాగాలలో లాగా ఆయన శుద్ధబంగళా, అమృతవాహిని, రంజని, ఉమాభరణం, హంసానంది మొదలైన చిన్నరాగాలలోను అత్యద్భుతమైన స్వాతంత్ర్యంతో రాగవిస్తారం రక్తిగా కొనసాగించేవారు. ఆయన వాద్యంలో రసావేశమే కానీ వీరావేశం ఉండేది కాదు.

ఆయనొక నిత్య విద్యార్థి, విజ్ఞానఖని, పరిశోధకుడు. ప్రపంచ సంగీతమందుగల విశేషాలను గ్రహించాలని అమితమైన కోరిక ఉన్న వ్యక్తి. వయోలిన్ పాశ్చాత్య వాద్యము అగుటచేత ఆయాదేశాలలో వయోలిన్ గురించి రచించిన గ్రంథములను మరియు ఆ దేశములందు ప్రఖ్యాతి చెందిన వయోలిన్ విద్వాంసుల గ్రామఫోన్ రికార్డులను సంపాదించి, విని వాటిలోని విశేషములను గ్రహించేవారు. ఇంగ్లీషు భాష పాఠశాలలో నేర్చుకోకపోయినా – పిల్లలు పాఠాలు చదువుకుంటున్నప్పుడు, ఆంగ్లేయ భాషా కోవిదులు మాట్లాడుతున్నప్పుడు శ్రద్ధగా వినటం వల్ల నాయుడుగారికి ఇంగ్లీష్ భాష చిన్నచిన్నగా చక్కగా మాట్లాడటంతోపాటు ఇతరుల సంభాషణ కూడా అర్థం చేసుకునేవారు. ప్రక్క వాద్యంగా వయోలిన్ వాయించడంలో వారిది ఒక ప్రత్యేక శైలి. దక్షిణాదిన ప్రముఖ గాయకులైన అరియక్కుడి రామానుజ అయ్యంగార్, మహారాజపురం విశ్వనాథ అయ్యర్, సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్, ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్ ప్రభృతులతో పాటు 'గాయక సార్వభౌమ' శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారి కచేరీలకు కూడా వయోలిన్ సహకారం అందించి వారిని మరియు రసికులైన శ్రోతలను ఒకేవిధముగా అలరించి మెప్పు పొందారు. ప్రక్కవాద్యపు కచేరీలలో ఒదిగి ఉండే నాయుడుగారు సోలో కచేరీలలో విశ్వరూపం చూపేవారు. 1938లో దక్షిణాదిన వెల్లూర్ లో వయోలిన్ మీద మొట్టమొదటి సారిగా సోలో కచేరీ చేసిన ఘనత నాయుడుగారిదే. గొప్ప వ్యక్తిత్వం,

మనోధర్మం, విశిష్ట శైలిగల ఆయన వయోలిన్ వాదన ప్రదర్శనకు ప్రక్కవాద్యంలో అవకాశం చాలా తక్కువ కనుక తమ ఊహలను, కల్పనలను స్వేచ్ఛగా, విస్తారంగా, విస్మయావహంగా శ్రోతలకు వినిపించటానికి ఆయన స్వతంత్ర సోలో కచేరీలు ఎక్కువగా జరిపేవారు. దక్షిణదేశపు గాయకులందరూ నాయుడుగారి వయోలిన్ ప్రక్కవాద్యమునకు మురిసిపోతే వయోలిన్ విద్వాంసులు వీరి సోలో కచేరీలు విని స్వయంగా జోహారులర్పించేవారు. దక్షిణాదిన ప్రఖ్యాత వయోలిన్ విద్వాంసుడు, ట్రావెంకోర్ ఆస్థాన విద్వాంసులు కుంభకోణం రాజమాణిక్యం పిళ్ళై ఒకసారి నాయుడుగారి సోలో కచేరీ ఆసాంతం విని చివరలో అయనను కలిసి చేతులు జోడించి 'అయ్యా మేము పొట్టకొరకు వయోలిన్ వాయించుకుంటున్నాము, మరి మీరు సంగీతం కొరకు వాయిస్తున్నారు' అని ప్రశంసించారు.

దృఢసంకల్పంతో, ఏకాగ్ర దృష్టితో బహిరంగమైన చేష్టలేమీ లేక ఫిడేలే తామై, తామై ఫిడేలయ్యి నాదామృత సొగసులు కురిపించిన "ఫిడేలు నాయుడుగారు" జనం హృదయాలలోనేగాక నాలుకపై నాట్యమాడడం సహజం. కర్ణాటక సంగీతముతో పాటు హిందుస్తానీ సంగీతమందు కూడా నాయుడుగారికి అభిలాష ఎక్కువగా ఉండటంతో ఆ రోజులలో ప్రముఖ హిందుస్తానీ గాయకులు 'ఫయాజ్ ఖాన్', 'బడే గులామ్ అలీఖాన్' లాంటి వారి సంగీత కార్యక్రమాలు రేడియోలో విని ఆనందించేవారు. నాయుడుగారు ప్రఖ్యాత సంగీత సభలలో, పరిషత్తులలో వారి అమూల్యమైన సందేశములను ప్రసంగముల ద్వారా శ్రోతలకు అందజేసేవారు. ఒకసారి మద్రాసు సంగీత సమావేశం అధ్యక్ష ప్రసంగంలో కర్ణాటక సంగీత ప్రత్యేకత గురించి వారు ప్రస్తావిస్తూ – కర్ణాటక సంగీతం పాశ్చాత్య సంగీతం కంటే విభిన్నమైనదని, ఒక లక్ష్యం కలిగినదని, ఒక ఉద్రేకాన్ని రగిలించడం కోసమో, పాపను నిద్రపుచ్చడానికో, మహారాజును రంజింపచేసి కానుకలు పొందుటకో కాదని, మానవుని ఆత్మకు బంధవిముక్తి కలుగచేసి సంసార కారాగార లోహ ప్రతిబంధకాలను తొలగించే ఒక అద్భుత శక్తి సంగీతానికి ఉన్నదని, సంగీతం ఒక నాద బ్రహ్మోపాసన, ఒక యోగాభ్యాసమని, కర్ణాటక సంగీత విద్వాంసులు ఈ యోగసాధన ద్వారా ముక్తిపొందిన మహాయోగులని అని ప్రశంసించారు. రవివర్మ పెయింటింగ్ చిత్రములు చూడగానే మనసు ఎంత ఆనందముగా పరవశిస్తుందో వారి వయోలిన్ వాదనము విన్నవారు కూడా అంతే రసానుభూతిని పొందేవారని అని ఆరోజులలో పెద్దలు చెప్పుకునేవారు. శాస్త్రీయ సంగీతమే కాకుండా జానపద గీతాలు, లాలి పాటలు, స్త్రీల పాటలు కూడా నాయుడుగారు కచేరీలలో వాయించి సంగీతములో విభేదాలు ఉండకూడదని రుజువు చేసారు. ఎంకి పాటలు, మేలుకొలుపు పాటలు, ఓరోరి బండివాడ లాంటివి మరియు జంతువుల అరుపులు, పక్షుల కూతలు మొదలైనవి, యూరోపియన్ ట్యూన్స్ వాయించి అన్ని వర్గముల శ్రోతలకు ఆనందానుభూతిని కల్పించేవారు.

వారు మంచి చమత్కారి కూడా. గారడీకి కూడాలేని అద్భుతశక్తులు సంగీత గానానికి ఉంటాయని మన విశ్వాసం. వారు ఒకసారి 'గంట్యాడ' లో కచేరీ చేస్తుంటే రెండు పాములు

వచ్చి వయోలిన్ వాదన విన్నాయని చెప్పుకునేవారు. దానికి నాయుడుగారు 'ఆ ప్రదేశం అటువంటిది. నేను కాదు, ఎవరు వాయించినా వస్తాయన్నారు'. మరొక చోట వారు దీపకరాగం వాయిస్తే గుడ్డలు అంటుకున్నవట. అది తమ వాదన ప్రభావం వల్ల కాదని, శ్రోత పరధ్యానంగా బీడీ కాల్చడంవల్ల కాకతాళీయంగా జరిగి ఉండవచ్చని అంటారు నాయుడుగారు. సుమారు 1944 ప్రాంతంలో రాజమహేంద్రవరంలో దేవులపల్లి కృష్ణశాస్త్రి గారికి సన్మానం జరిగినప్పుడు నాయుడుగారు ఫిడేలు వాయించారు. తమ వాయులీనంలో లీనమైన శ్రోతలనుద్దేశించి నాయుడుగారు 'నేను విద్యాధికుడిని కాను, ధనాధికుడిని కాను, నాకేమీ లేదు – ఉన్నదల్లా ఈ కఱ్ఱ ముక్క ఒక్కటే. దీని ఆధారంతోనే ఈ భవజలనిధిని ఈదడానికి ప్రయత్నిస్తున్నాను' అని అన్నప్పుడు అంతటి ప్రతిభాశాలిలోని ఈ సహజవినమ్రత శ్రోతలను కంటతడి పెట్టించింది. నాయుడుగారి మనస్తత్వం చాలా సున్నితమైనది. శిష్యులు ఎవరికైనా సంగీతం రాకపోతే నీకు రాదు అని వారి ముందు చెప్పేవారు కాదు. ఎందుకంటే వాళ్ళ మనస్సు నొచ్చుకోవచ్చు కాబట్టి. అన్నివర్ణముల వారికి సంగీత విద్య నేర్పేవారు. ఎవరికైనా సంగీతం సరిగ్గా అబ్బకపోతే వారు అటువంటి శిష్యులకు డబ్బులు ఇచ్చి స్వగ్రామం వెళ్లి వ్యాపారం చేసుకోమని సలహా ఇచ్చేవారు. శిష్యులను సొంత కుటుంబ సభ్యులుగా చూసుకునే వారు. వీరు విజయనగరం కళాశాలలో పనిచేస్తున్నప్పుడు ఎంతోమందికి చక్కటి గాత్ర సంగీతాన్ని, వయోలిన్ వాద్యాన్ని నేర్పి వారిని గొప్ప విద్వాంసులుగా తీర్చిదిద్దారు. వారి శిష్య వర్గమంతా వారి వంశంవారే అనిపించేటంతటి విద్యాదాత వారు. వీరి శిష్యులు అనేకులు ఉన్నప్పటికీ .. సర్వశ్రీ శ్రీపాద పినాకపాణి, నూకల చిన సత్యనారాయణ, అన్నగారి కుమారుడు ద్వారం నరసింగరావునాయుడు, మారెళ్ళ కేశవరావు, ఘంటసాల వెంకటేశ్వరరావు, పి. సుశీల, రాధా నారాయణన్, టి. ఎమ్. పట్నాయక్, కృష్ణ అయ్యంగార్, భుబనేశ్వర్ మిశ్ర ముఖ్యులు. వీరి కుమారుడు భావనారాయణరావు , కుమార్తె మంగతాయారు, మనుమరాలు ద్వారం లక్ష్మి, మనుమడు ద్వారం త్యాగరాజ్ కూడా విద్వాంసులే. నాయుడుగారి బాణీ ఎవరికీ రాలేదు. వారి బాణీ ఆయనతోనే మొదలు మరియు ఆఖరు. ఆయన పలువురు శిష్యులను తీర్చిదిద్దిన కులపతి.

నాయుడుగారి సమకాలీన విద్వాంసులు, ప్రముఖులలో కొంతమంది నాయుడుగారి ఔన్నత్యాన్ని, వాద్య వైభవాన్ని ప్రశంసిస్తూ తెలియచేసిన మధురమైన పలుకులను కొన్నింటిని ఇక్కడ ప్రస్తావించుట ఎంతో ముదావహం.

శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ గారు చెన్నపురిలో నాయుడుగారి వయోలిన్ వాదన విని "ఆయన ఏ సంగతి వాయించినా, ఎంత మృదువుగా, ఎంత ఘనంగా కమాను తీడినా నాదమునందు స్నిగ్ధత, గాంభీర్యము కొంచమైనను చెదరినదన్నమాట ఒక్కసారైనను మా అనుభూతికి రాలేదన్నారు".

నాయుడుగారి స్వరకల్పన విచిత్రము, మనోహరమని; లయాభిమానులకు గాని తన సోలో కచేరీలో మృదంగ సహకారమిస్తున్న విద్వాంసునికి గాని అర్థముకాని కష్టతరమైన లెక్కల జోలికి పోక, 5 జాతులను తరంగమువలె ప్రస్తారం చేస్తూ, రంజన

చెడకుండా మధ్య మధ్యలో చిన్న చిన్న ముక్తాయిలను ప్రయోగిస్తూ శ్రోతలను ఏ మాత్రమూ విసిగించకుండా స్వరకల్పన చేసేవారని, నాలుగు కళల చౌకంలో పల్లవులు మంచినీళ్ల ప్రాయంగా అప్పుడప్పుడూ వాయించేవారని, వినోదార్థం గతిభేద పల్లవులను వాయించేవారని; కచేరీ చివరభాగంలో పాశ్చాత్యపు సంగీతపు చిన్న చిన్న కల్పనలు, జానపద గేయాలు వాయించి శ్రోతలకు మనోల్లాసం కలుగచేసేవారని అంటూ ఉండేవారు డాక్టర్ శ్రీపాద పినాకపాణి గారు.

భైరవి వంటి ఘనరాగాలు ఆయన ప్రస్తారం చేసినప్పుడు మంద్రంలో నాదపుష్టి మేఘపు ఉరుమును, అతితారంలో ఆయన చూపే కొన్ని ద్రుతప్రక్రియలు మెరుపును స్ఫురింపచేసేవని; కమాను తేల్చి రాగప్రస్తారం చేసేవారని; ఒక్కొక్క రాగం స్వర స్వర సంభందం, జాతి జాతి సంబంధం, స్థాన స్థాన సంబంధం కలిగి తైలధారవలే అవిరళంగా ఒక గంటకు తక్కువలేని అఖండ ప్రస్తారం చేసి చూపేవారని; రెండు తీగలమీద ఒకే పర్యాయం వ్రేలువేసి కమానును ద్రుతంగా త్రిప్పుచు కొన్ని నాదాలు సృష్టించటంలో, ఇంకా ఇటువంటి ప్రక్రియలలో ఆయనకే ఆయనే సాటియని అంటారు ప్రముఖ వాయులీన విద్వాంసులు నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు గారు.

'మార్దంగికాగ్రేసర' కోలంక వెంకటరాజు గారు నాయుడుగారి గురించి ప్రస్తావిస్తూ – వారు ప్రతిరోజూ వారింట రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు వయోలిన్ వాయిస్తే సంగీతాభిమానులు, పట్టణ ప్రముఖులు విచ్చేసి వారి గానామృతాన్ని విని ఆనందించేవారని, వారి వాద్యంలో రోజుకొక ప్రత్యేకత ఉండేదని, ఒకరోజు కీర్తనలకు ప్రాముఖ్యత ఇస్తే మరొక రోజున రాగాలాపనలో వివిధ రీతులు మనోరంజకంగా మంద్ర, మధ్యమ, తారస్థాయిలలో ప్రస్తారం చేసేవారని, వారి కంజీరా వాద్యంలో అత్యంత విన్యాసములతో కూడిన కొరప్పులు అనగా తగ్గింపులు విద్వత్పరంగా ఉండేవని – అనేవారు.

చమత్కారంగా మాట్లాడుతూ మధ్య మధ్య చుట్టపొగ సుతారంగా పీలుస్తూ చూడవచ్చినవారిని పాటలతోనే కాక మాటలతో కూడా ముగ్ధుల్ని చేసే శక్తి నాయుడుగారిలో ఉంది అంటారు శ్రీ ఆరుద్ర గారు.

నాయుడుగారిది రాళ్లను కరిగించే విమల గాంధర్వమని, అయన చేతిలో కమాను ఫిడేలు తీగలపై నాట్యం చేసేదని, ఒకసారి కోకిలల కాకలీ స్వరాన్ని మరోసారి సముద్రాల నిర్ఘిద్ర ఘోషను ఆ తీగలు పలికించేవని, ఆయనకు సంగీతమే విద్య, సంగీతమే ధనం అని, ఆ విద్యా ధనాన్ని అయన దాచుకోకుండా ఎందరో శిష్య ప్రశిష్యులకు దాన్ని దానం చేశారని కొనియాడారు శ్రీ నందూరి రామమోహనరావు గారు.

కమానుతో కమనీయ గానాలూ కల్పించే ఫిడేలు విద్వాంసులు ఎందరు ఆంధ్రదేశంలో ఉన్న నాయుడుగారు ఫిడేలు చేతబట్టగానే ఒక స్వప్న జగత్తు ద్వారాలు గభాలున తెరచినట్లుంటుందని ప్రశంసించారు శ్రీ రావూరు వెంకట సత్యనారాయణరావు గారు, విశ్రాంత ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడెమీ సభ్యులు.

నాయుడుగారొక కదిలే గ్రంథాలయమని, అన్ని వేళల్లో ఆయన పంచేంద్రియాలు చాలా అప్రమత్తంగా

ఉండేవని; కర్ణాటక, హిందుస్తానీ, పాశ్చాత్య సంగీతాలు అది గాత్రమైనా, వాద్యమైనా సరే వాటిలో ఏదైనా కొత్త పద్ధతి, క్రొత్త సంగతి, లయ విన్యాసం, గతిభేదము – ఏది కనపడినా ఠక్కున పట్టుకుని మదిలో దాచేసి తాళం పెట్టేవారని; ప్రతీరాత్రి వారింట్లో చేసే సంగీతసాధనా కచేరీలలోనో, బయట కచేరీలలోనో తళుకుముక్కలా వాటిని ఒక్కొక్కటీ వదిలేవారని; అన్ని రకాలైన సంగీతాలలోని సారాన్ని గ్రహించేవారని అంటారు వీణా విద్వాంసురాలు కుమారి వేమూరి రామలక్ష్మిగారు.

కవీశ్వరులు, సాహితీ ప్రియులు నాయుడుగారిని స్తుతిస్తూ పద్యాలు వ్రాసారు. విశ్వనాథ సత్యనారాయణగారు 'ఈ వాయులీన సాహిత్య మాధుర్యముల్.. దేవతాస్త్రీ కంఠదీప్తరావమ్ములో, పారిజాతామోదభావమ్ములో, సురనదీ జీవమ్ములో .....' అని ప్రశంసించగా; గుంటూరు శేషేంద్రశర్మ 'ఒక గంధర్వుడు బంధముక్తుడయి నీలోన్మీలితాకస వీథికి ఏగెన్ ...' అని; కవి మరియు నాయుడుగారి సన్నిహితులైన శ్రీరంగం నారాయణబాబు 'నాయుడుగారు! మీ వ్రేళ్ళు ఘనరాగ పంచకం, మీ శరీరమాకాశం, మీ హస్తం హరివిల్లు, చిత్రచిత్ర వర్ణాలు శ్రీవారి వ్రేళ్ళు, మీ వ్రేళ్ళు పలికే వేళల విశ్వరూపమే వినిపిస్తుంది కనిపిస్తుంది' అని; వ్యాసకర్త, కథకుడు శ్రీరమణ – ''ఆయన అసాధారణ ప్రజ్ఞావంతుడని, అనితరసాధ్యమైన సాధనతో వాయులీనాన్ని పూర్తిగా లొంగదీసుకుని – గుండెలకు హత్తుకొని – గుప్పెళ్ళతో వశపరుచుకొని – తనలో లీనం చేసుకున్న సిద్ధుడని, రాగప్రస్తారాన్ని బట్టి మొహమాలీ వస్త్రం మీద ముత్యాలు జారినంత మృదువుగా చేతితో వయోలిన్ వాద్యాన్ని పలికించేవారని అన్నారు''.

సాహితీ ప్రియులు మోదుగుల రవికృష్ణ నాయుడుగారి నాదం వింటుంటే 'ఆ ఒడ్డునుండి ఈ ఒడ్డువరకు ఒరుసుకొని విస్తారజలరాశితో, నిస్తారంగా నిశ్చల గంభీరగమనంతో ఉరవడి లేకుండా సాగిపోయే నదీమతల్లి కళ్ళముందు సాక్షాత్కరిస్తుంది' అని అభివర్ణించారు. ''నాలుగు తీగల్నీ ఆనీ ఆనని చూపులతో కదలిస్తే : నాలుగు యుగాల సాగిన తపస్సు : నాలుగు దిక్కులా ఆవహించిన మంద్రనాదావరణమై ధ్వనించింది'' అని అంటారు భూసురపల్లి వెంకటేశ్వర్లు గారు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నాయుడుగారి వయోలిన్ వాదనము విని అనుభూతిని పొందారు. సరోజినీదేవి నాయుడు కూడా వారి పాశ్చాత్యపు ట్యూన్స్ విని ఆనందించారు. వయోలిన్ వాద్యములో ప్రపంచ విఖ్యాతిపొందిన యహూదీ మెనూహిన్ నాయుడుగారి వాయిద్యాన్ని ప్రత్యక్షంగా విని ప్రశంసించారు పాశ్చాత్య సంగీత స్వరకర్త అలన్ హోవనెస్ నాయుడుగారు వయోలిన్ వాయిస్తూ ఉంటే తాను పియానో పైన అనుసరించి అభినందించాడు.

నాయుడుగారి వైదుష్యం తలచుకున్నప్పుడల్లా మనకు అన్నమయ్య పదాలు 'ఏమని పొగడవచ్చు నీతని ప్రభావము .. అనంత సూర్యతేజుఁడట కాంతి చెప్పనంత .. దనుజాంతకుండట ప్రతాపమెంత ...' స్ఫురణకు వస్తాయి. ఆంధ్రావనికి అఖండకీర్తిని ఆర్జించి వాయులీన వాద్యంలో హిమాలయ శిఖరమనిపించుకున్న పుంభావ సరస్వతి నాయుడుగారు. దాక్షిణాత్యుల జోహారులతో పాటు సుమారు అయిదు దశాబ్దాల సంగీత ప్రస్థానంలో

అయన అందుకోని బిరుదులూ, సన్మానాలు లేవేమో. మైసూరు, తిరువాన్కూరు మహారాజులు వారిని రాజ లాంఛనాలతో సత్కరించారు. ప్రఖ్యాత వయోలిన్ విద్వాన్ మైసూరు చౌడయ్య నాయుడుగారిని ఇంటికి ఆహ్వానించి ఘన సత్కారంతో పాటుగా ఒక సప్త తంత్రుల వయోలిన్ బహూకరించి వారి ప్రతిభను కొనియాడారు. విశాఖపట్నం పురజనులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి ద్వారా అపురూపమైన ఒక రోత్ వయోలిన్, ఒక వజ్రపుటుంగరంతో ఘనంగా సన్మానించారు. రాజా విక్రమ దేవవర్మ మరియు బర్ద్వాన్ ఠాకూర్ సాహెబ్ వారలచే స్వర్ణపతకం, జయపురం మహారాజా మరియు సరస్వతి గానసభ (కాకినాడ) వారిచే స్వర్ణఘంటా కంకణములు; మద్రాస్ మ్యూజిక్ అకాడమీ వారిచే 'సంగీత కళానిధి', మైసూరు దర్బారులో సువర్ణ రాజముద్రికతో 'సంగీత రత్నాకర', విజయనగరం రాజావారిచే 'గాంధర్వ విద్యాభూషణ', ఆంధ్ర సారస్వత పరిషత్ వారిచే 'గానకళా విశారద', ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిచే 'కళాప్రపూర్ణ' ఇత్యాది బిరుదులు; శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వారి 'డాక్టర్ ఆఫ్ లెటర్స్' పట్టా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఆస్థాన గాయకుడుగా, కర్ణాటక బాణీ వాద్య సంగీతంలో ప్రతిభకు గుర్తింపుగా రాష్ట్రపతి అవార్డు వారికి లభించాయి. ఇన్ని సత్కారాలు పొందడానికి వారి అకుంఠిత దీక్షే ప్రధాన కారణం. భారత ప్రభుత్వం వారు పద్మశ్రీ పురస్కారం ఇవ్వటంతో పాటు నాయుడుగారి శతజయంతి సందర్భంగా పోస్టల్ స్టాంపు విడుదల చేసి వారిని గౌరవించింది.

ఆంధ్ర, తమిళ, కన్నడ సంగీత ప్రియులను ఒక్కటిగా కలిపిన కర్ణాటక సంగీతములాగ కన్నడనాడులో పుట్టి, తెలుగునాట మనుగడ గడిపి, తమిళనాడులో స్థిరపడి సుమారు అర్ధశతాబ్ది పాటు సంగీతప్రియులకు వయోలిన్ వాదనలో వరప్రసాదిత నిపుణతో, అందచందాల పరిశీలనతో అపాకృతం, అనిర్వచనీయం అయిన ఆత్మానందం చేకూర్చి అనేకానేక బిరుదులూ, అఖండ సన్మానాలు పొందిన నాయుడుగారు 1964 నవంబర్ 25వ తేదీన తుది శ్వాస వీడి వైకుంఠనాధుని ఒడికి చేరుకున్న .. సంగీతప్రియ హృదయాలలో సదా చిరస్మరణీయుడు. పాశ్చాత్యులు వెళ్ళిపోయినా వారి వాయిద్యాన్ని మన సొంతము చేసిన ఫిడేలు నాయుడుగారు మరువలేని మరపురాని మధురమైన మహామనీషి. ఇటువంటి మహోన్నత వ్యక్తికి జాతి ఏమిస్తే ఋణం తీర్చుకోగలదు .. 'అన్నామయ్య మీకు సాష్టాంగ వందములు .. అందుకోవయ్య ఓ వెంకటస్వామీ' అని ఘనంగా నివాళులు అర్పించుట సర్వత్ర సమంజసం!

అనితరసాధ్యమైన, అపురూపమైన వయోలిన్ బాణీని సృష్టించి, పండిత పామర రసికులను మహదానందపరిచిన వెంకటస్వామినాయుడు వంటి వయోలిన్ విద్వాంసుని మరొకరిని బ్రహ్మదేవుడు సృష్టించగలడా అనేది సందేహాత్మకమే! స్వప్నసీమల కవాటాలు కమానుతో తెరిపించిన నాయుడుగారు స్వర్గసీమ ద్వారాలు తెరిపించుకుని గానసరస్వతిలో లీనమై అక్కడ ఏ రాగాలు వినిపిస్తున్నారో .. ఏ భోగాలు అనుభవిస్తున్నారో..........

**(శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు గారి 131వ జయంతి సందర్భంగా ఈ వ్యాసం ప్రచురణ చేయబడినది)**

# A Varnam on Chachchatputa Talam

**Vaishnavi Vishnubhatla,**
M.A.(2nd Year), Potti Sriramulu University,
Hyderabad, Telangana – India.
Saishanmukh9@gmail.com

**Abstract:**

A varnam is a critical piece in Carnatic music and Bharatanatyam dance, serving as a bridge between the pure and expressive aspects of the art forms. This study focuses on a specific varnam dedicated to Sri Vaishnavi Devi, set in the Raga khamas and Chachchatputa Talam and composed by Dr.Gowri Rammohan.

**Keywords:**

Chachchatputa Tala Varnam, 108Talas, Margi talas, Dr Gowri Rammohan.

**Introduction:**

A varnam is a critical piece in Carnatic music and Bharatanatyam dance, serving as a bridge between the pure and expressive aspects of the art forms. This study focuses on a specific varnam dedicated to Sri Vaishnavi Devi, set in the Raga khamas and Chachchatputa Talam and composed by Dr.Gowri Rammohan.

Dr. Gowri Rammohan is a double doctorate, Ph D in Psychology and Ph D in music, from Andhra University. She is the first one to get a PhD. in music from the department of Music from Andhra University. She served as Head of the departments of psychology and music. Her initial music training started under Sri Lalgudi Krishna Murthy, Nellikuppam, sri Tiruvarur Balasubramanyam, Mannargudi, Tamil Nadu. Her major books published include, 'An Insight into the lives and works of the Musical Trinity', in music.

As a teacher and researcher in psychology and music she carried out extensive research with a major research project funded by UGC for a period of two years from 2000-2002. The project was entitled "The effect of training in South Indian music on Physical and Cognitive abilities."

Varnam

Raga : Khamas

Tala : Chachchatputa

Composer : Dr Gowri Rammohan

Pallavi:

Ṡ , , Ṡ N D P , M G R G M , , , |
Sri - - Vai - shna vi - De - - - Vi

S , , M G , M , P , D P M P D N |
Sa - - ma ga - na - pri - ye - ja na ni - |

Ṙ Ṡ N D N , , , | D N Ṡ Ṁ Ġ Ṙ Ṡ ,
Am - - - ba - - - | ee - - pa - - ra -

N Ṡ D N P D N Ṙ Ṡ N D P M G M , ||
Ke - - - la - - - na - - - mma - - - ||

**Anupallavi:**

N Ṡ N Ṡ , N D N P D M P , M G M |
Va - - - - ni - - ra - - - - ma - - |

S M G M P M G M M G M N D , , , |
Ka - - - li - - - ma - - - ta - - - |

D N Ṡ Ṁ Ġ Ṙ Ṡ , | N Ṡ D N P D N Ṡ
Cha - - chcha - tpu ta - | ta - la vi la - si ni

Ṡ N D P D , , , M G M N D P D N||

Vi - ja - ya - - - sun - - - da - ri - ||

## Muktaii Swaram :

Ṡ , , , , Ṡ N D N , , , , N D P |

D , , , , D P M P , , , , M G M|

S M G M P M G M|P Ṡ N D N , , ,

D N D P D , , , P D P M P , , , ||

S M , G M , P M P N , D N , P D |

M P D N Ṡ , , Ṙ Ṡ N D P D , , , |

S S , M G M P D|N Ṡ N Ṙ , Ṡ N D

P D P N , D P M S M G M , P DN||

**Charanam:**

N , , , Ṡ , , ,N D P D M , G ,|

Ni - - - saa - - - ti - - - ye - va -|

M , , , , , M G M N D P D , , ,|

Ru - - - - - sri - - ra - ja ra - - - |

D N Ṡ N Ṡ , , , |Ṙ Ṡ N D N , , ,

Je - - swa ri - - - | va - ra - hi - - -

Ṡ N D P D , , , M G M N D P D N||

Sri - gow - ri - - - bha - - rga vi - - - ||

## Chitta Swaram1 :

D , , P , , M , G , , M , , P ,|

S , , M , , G , M , , P , , D ,|

N , , D , , N ,| P , , D , , M ,

S , , M , , G , M , , P , ,D,||

## Chitta Swaram2 :

Ṡ , , , N , Ṡ , N D N Ṙ Ṡ Ṙ N Ṡ|

N D P D M P D N Ṡ N D P M G M,|

S M G M D P D ,|N Ġ Ṙ N Ṙ Ṡ N D

P D P M G M , S M G M D P D ,||

## Chitta Swaram3 :

D , , , N D D N D P , M G M P N|

D , , , N Ṡ D N P D M P G M P N|

D , , , M P D N | D , , , Ṡ N D P

D , , , G M P N D , , , M G M N||

D , , , S M , G M , P N , D N , |

Ṡ Ṡ , Ṁ Ġ Ṙ Ṡ , N N , Ṙ Ṡ Ṙ N , |

D D , N D P D , |Ṡ Ṁ , Ġ Ṙ Ṡ N D

N Ṙ Ṡ N D P M S M , G , M P D||

## Discussion:

## Rhetorical Beauties:

The bhava expressed in the line: "Sri Vaishnavi Devi Samagana Priye Janani Amba e Par Akela Amma" can be broken down as follows:

**1. Sri Vaishnavi Devi** – This refers to Goddess Vaishnavi, a form of the Divine Mother associated with strength and protection. The bhava here is one of reverence and devotion towards the goddess, recognizing her as a divine protector and guide.

**2. Samagana Priye** – "Priye" means beloved, and "Samagana" refers to the Sama Veda, which is a collection of hymns sung melodiously. The bhava here reflects musical devotion and spiritual exaltation. The Goddess is seen as one who loves the singing of Sama Veda, indicating her connection to divine music and the rhythmic beauty of Vedic chants.

**3. Janani Amba** – This means "Mother Amba," recognizing the Goddess as a motherly figure. The bhava here is one of maternal affection and unconditional love, portraying the goddess as a nurturing and compassionate mother figure who cares for her devotees.

**4. E Par Akela Amma** – This phrase refers to the Mother standing alone on "this shore" (e par), which can symbolize the material world or the journey of life. The bhava here is one of solitude and guidance. The mother (Amma) is seen as standing alone but ever-present to guide

her children through life's challenges. It evokes a sense of comfort, as even in moments of feeling alone, the divine mother is present to provide protection and support.

**Overall Bhava:**

The overarching emotion is a deep sense of devotion, maternal love, and spiritual reverence towards Goddess Vaishnavi. The worshiper views the Goddess as a nurturing mother, lover of divine music, and a powerful protector who stands as a guiding force through life's challenges.

**Musical Explanation:**

This varnam is claimed to be in the Raga Khamas which is a janya raga, derived from the 28th Melakarta raga, Harikambhoji. It is an asymmetric raga, meaning it does not follow a straightforward ascending and descending scale. Instead, it has a vakra (zigzag) pattern in its ascent.

Arohana : S M G M P D N Ṡ

Avarohana : Ṡ N D P M G R S

The notes used in Khamas are: Shadjam , Chatusruti Rishabham , Antara Gandharam , Shuddha Madhyamam , Panchamam , Chatusruti Dhaivatam , Kaisiki Nishadam. Khamas is also a bhashanga raga which has Kakali nishadam as anya swaram.

Chachchatputa Talam is part of the Marga Tala system, which is one of the oldest and most traditional tala systems in Indian classical music. The term "Chachchatputa" combines "Chatu" (four) and "Chatputa" (a specific rhythmic pattern), indicating its unique structure.

The first tala in the 108 talas is Chachchatputa Talam.

The tala is composed of a sequence of beats and pauses, creating a complex rhythmic pattern. Typically, it consists of 32 beats, divided into four parts.

**The structure is:**

Guruvu (8)+ Guruvu (8) + Laghuvu (4)+ Plutam (12) =32Beats

This talam has Nishabda and shashabdha Kriyas.In Purvangam Pallavi and anupallavi consists of 1 avrutam and muktayi with 2 avrutams. In uttarangam the first and second charanams consists of 1 avrutam and the third charanam consists of 2 avrutams.

**Structure and Composition:**

The varnam in Chachchatputa Talam typically follows a structure that includes a pallavi (opening section), anupallavi (second section), and charanam (concluding section). Each section is meticulously composed to highlight the rhythmic intricacies of the talam. The Chachchatputa Talam, with its unique cycle, requires the performer to maintain precise timing and coordination.

**Rhythmic Complexity:**

Chachchatputa Talam is known for its complex rhythmic structure, which can be challenging for both musicians and dancers. The talam's cycle demands a deep understanding of rhythm and the ability to maintain consistency throughout the performance. This complexity adds a layer of depth to the varnam, making it a true test of the performer's skill.

**Conclusion:**

Unique talas like Chachchatputa Tala and lesser-known ragas may not be as familiar or widely performed as more common ones, but they hold immense artistic value and depth. These rare compositions offer rich opportunities for creative exploration and technical mastery, both for musicians and dancers. Encouraging the performance and study of such talas and ragas is essential to preserving the diversity and complexity of classical music. By singing and showcasing these unique forms, artists can expand their repertoire, enrich the tradition, and inspire audiences to appreciate the full spectrum of rhythmic and melodic possibilities within the classical framework.

**References:**

1. www.ragasurabhi.com
2. Dr. Gowri Rammohan.

# Journey with a 'HERO'
## (Four decades of my musical journey with my HERO )

**Patri Satish Kumar,**
**Chennai, 9444069890**

Literally don't know where to start. No words can express the feel of emptiness that I am feeling past few days. May be the same I felt thrice before when my parents and my guru passed away. HERO worship in every sense of life looking at him. Fondly remember my first introduction with my HERO, when I was a 10-11 old kid, after my concert ( junior slot ), the head of that institution ( Violin vidwan  Sri Dwaram Durgaprasada Rao garu ) called me to introduce to my HERO. A very handsome , filled with grace of a LION with well built white n white khaddar and room filled perfume person looking at me with a blessing smile… (Still feel his Presence). When I touched his feet, blessing me he said, "YOU GOT BRIGHT FUTURE". The moment of reality …, instant bondage and love that continued till his last breath. His care towards my music , my journey of music was so intense and always used to enquire about how the field is and how I am managing the instruments.

Legends talking to an unknown kid was very rare in those days. Whenever he used to visit my place for concerts in 80s, it's a dreamy day for all the students. Whom ever he performs we used to get one feeling … WOW…. WHAT A COMBO TODAY. Slowly, I used to understand how legends can match when they play with different artists … this was a great learning lesson for life looking at my HERO. Always a happy and cheerful musician with lots of jokes around , keeping the atmosphere lively. Every other minute he used to bring in his guru's name and his experiences with him and used to educate the students and his fans the importance of "GURU BHAKTHI". Even at home always caring his instruments and their tonal quality along with left balance. Just by observing him , one can learn so much about mridangam. He literally lived in a world called "MRIDANGAM". That's my personal feeling.




He encouraged me a lot thru giving me opportunities to sit along with him, on Khanjira. Every concert is like a test. His embellishments while accompanying stalwarts used to amuse me with so many sleepless nights with enjoyable discussions about his playing. On the spot improvisation is the key success of his journey as i observed. Being magnanimous towards his fellow musicians, junior performers and financially backward students with encouraging words and helping them out right without thinking twice has been his

common behaviour that I observed in my journey. Mridangam is his world. Thinking of his guru and sharing his journey with his guru used to be the common topic, with watery eyes (every time). He always kept the enthusiastic kid in him, ALIVE… Being musically trendy, mentally trendy and mingling with youth all thru, he used to say… I FEEL VERY YOUNG WHEN I AM SURROUNDED BY YOUNGSTERS. SOOOO much to learn observing my HERO.

I had great fortune of my Vijayawada days when he used to come to meet his intimate friend “DANDAMUDI SIR”. I used to get a call from DANDAMUDI sir, satish where r u ? Can you come ? KAMAL IS COMING. I literally used to wait for that particular call. It’s a dream combo to see TWO LIONS sitting in front of me on chairs & of course me on floor. When DANDAMUDI sir talks about PALGHAT MANI IYER SIR , my HERO used to talk about PAZHANI SUBBUDU SIR. What great stories of that golden era they both used to share and what bondage these two LEGENDS used to have. I used to witness with absolute silence and filling my ears and eyes the presence of two LEGENDS.

Even after seeing a grand career over 6-7 decades he used to ask ( on a funny note)… Am I playing well ..? That used to be the care he used to take ( on a serious note ), even after seeing and achieving. Always thinking new tasteful koruvais and sharing with students around, A real guru, thinking about well wishing of the students and upcoming youngsters.

I never had the opportunity to see palghat mani Iyer sir or pazhani subbudu sir. But I was blessed to spend few golden moments of my life with my HERO. How much ever I write, words cannot compensate to describe my HERO.

A HERO FOREVER IN MY HEART… FOREVER INDEBTED TO YOU FOR YOUR ENCOURAGEMENT AND LOVE. I FEEL THAT SMILE, THAT ROYAL LOOK WITH GOLDEN EDGED SPECTACLES AND MAINLY THOSE REVERBERATING STROKES.



# A PHILATELIC TRIBUTE TO MUSIC



**Cdr G. Sriramarao,** I.N(Retd)

ఈ శీర్షికలో రాబోయే సంచికలలో గానకళ పాఠకులకు ప్రముఖ సంగీత విద్వాంసులపై భారతదేశంలో వెలువడిన తపాలా బిళ్ళలు మరియు కవర్లు, ఇతర ముఖ్యమైన అంశాలను సచిత్రమాలికగా మనకు అందజేయబోతున్న Cdr G. శ్రీరామారావు (విశ్రాంత ఉద్యోగి) జాతీయ స్థాయిలో పేరొందిన స్టాంపులు, నాణేలు తదితర అమూల్యవస్తువుల సేకరణాభిలాషి.

ప్రత్యేకంగా భారతీయ సంగీతానికి సంబంధించిన కళాకారులపై వెలువడిన పై విషయాలను సేకరించి, పలు పట్టణాల్లో ప్రదర్శనలను ఏర్పాటు చేసిన ఔత్సాహికులు. భారత నావికాదళంలో కమిషన్డ్ అధికారిగా 1967 నుండి 1993 వరకూ కమెండర్ హోదాలో పనిచేసినవారు. సంగీతాభిరుచి కలిగి 1990-96 ప్రాంతాలలో కులపతి ఐ.వి.యల్. శాస్త్రి గారి మార్గదర్శకత్వంలో గురువులు శ్రీ వి.వి.వి. శంకరం వద్ద సంగీత విద్యనభ్యసించి, డిప్లమో పొందారు.

ఈ సేకరణ క్రమంలో 4000 స్టాంపులు, 200 నాణేలు, 180 కాగితపు కరెన్సీ, సంగీతానికి సంబంధించినవి సంపాదించుటయే కాకుండా ప్రపంచవ్యాప్తంగా 13 దేశాలలో సంగీతవిద్వాంసుల పేర నిర్వహించబడుచున్న 76 పోస్టాఫీసుల విలువైన సమాచారం కూడా వీరివద్ద ఉంది. విశాఖ మ్యూజిక్ అకాడమీ, విశాఖపట్నం వారి సంగీత కార్యక్రమాల్లో వీరి సేకరణ ప్రదర్శనను తిలకించిన పద్మవిభూషణ్ శ్రీమంగళంపల్లి బాలమురళీకృష్ణ నుండి ప్రసంశలు అందుకున్నారు. ప్రఖ్యాత మద్రాసు మ్యూజిక్ అకాడమీలో కూడా 2014వ సంవత్సరంలో వీరి సేకరణాంశాలు 4 రోజుల పాటు ప్రదర్శనకు ఉంచబడ్డాయి. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో వీరి సేవకు గుర్తింపు లభించింది.

గానకళ ద్వారా ఆ విశేషాలను అందిస్తున్న శ్రీ రామారావు గారికి ధన్యవాదాలు.

## Jayadeva and Geetha Govinda

Jayadeva was a Sanskrit Poet, lived in what is now Orissa, circa1200 AD. He is most known for his composition, the epic poem Geetha Govinda, which depicts the love of the Hindu Diety Krishna and his consort Radha, considered an important text in Bhakthi movement of Hinduism. Two Hymns composed by Jayadeva have been incorporated in Guru Granth Sahib, the holy book of the Sikh religion.

Jayadeva was instrumental in popularizing the Dasavathara, the incarnation of Vishnu. The postal department issued 11 stamps with one stamp of Jayadeva and the other 10 on Dasavathara. It is the first time 11 stamps are issued in a miniature sheet in India, and also the 11 stamps as a setenant is the longest issued so far in India( may be in the World?) 19.5"




## Dasavatharas

Lord Mahavishnu is one of the deities of Trimurthis. The three functions namely cration, maintenance and destruction are being done by Trimurthis. Vishnu is known as the preserver in them. The term Dasavathara is related to Mahavishnu's ten incarnations. They are Matsya, Koorma, Varaha, Narasimha, Parasurama, Vamana, Rama, Balarama, Krishna and Kalki. All these incarnations take place in all yugas in cosmic scales.

Jayadeva was instrumental in popularizing the Dasvatharas, the incarnation of Vishnu. The postal department issued 11 stamps with one stamp of Jayadeva and the other 10 on Dasavathara. It is the first time that 11 stamps are issued in a miniature sheet in India, and also the 11 stamps setenant is the longest issued so far in India(may be in the world?) of 19.5".

## Classical Musicians honoured by issue of s issue of stamps

### Carnatic

**A.Vaidyanatha Iver(1844-1893)**

He was a composer of Carnatic Music, and was a great exponent of extemporaneous singing. He composed ragamalika with all the 72 melakartha ragas. His compositions are inTelugu and Tamil.



**Dwaram Venkataswamy Naidu(1893-1964)**

His genius raised the stature of Violin in India to such heights that Yehudi Menuhin, the greatest Western Violonist heard Naidu's violin and exclaimed 'Marvellous Professor. His Thrilling and enchanting recitals on Violin are ever remembered.




**Chembai Vaidyanatha Bhagavathar(1896-1975)**


A great vocalist of Carnatic Music, made great impact with his performances, where he was invariably accompanied by great instrumental stalwarts. He was awarded the titles of Sangitha

Kalanidhi, Sangitha Samrat and Abhinava Tyaga Brahma in Addition to many others. He donated all his earnings from his Concerts at the age of 60 to Gururuvayoor temple.




**Musiri Subrahmanya Iyer(1899-1975)**

He was one of the giants of Canatic Music of this century a great teacher in addition to a musician. Blessed with a beautiful high pitched voice with perfect tonal purity. He received many including Sangitha Kalanidhi and Padma Vibhushan.




**Ariyakkudi Ramanuja Iyengar(1890-1967)**

Was a singer, composer and teacher par excellence. He sang in a solid, virile style mostly in madhyamakala, which was his forte, although he was also fully in command over the vilambakala. President Venkataraman described him as Titan in the world of carnatic music.




**V. Lakshminaryana (1911-1990)**

Is a legendary multi faceted professor who was a Vocalist., Violonist, composer, teacher and Musicologist of great eminence. He introduced new techniques in the art of Violin playing. He Composed variety of musical forms.

**Lord Krishna Played the Musical Instrument Flute**









**King Ravana**

The earliest master of music, a great master of Veena" and Violin' which was known as the Ravana Hastha in those days



**Tansen(1506-1585)**

Greatest musician of Hindustani music Received musical education from Swami Haridas




**Bhaktha Kanakadas**

An ardent devotee of Lord Krishna




**Maharshi Valmiki**

The sage, and the author Of Ramayana in Sanskrit, revered as long as mankind lasts

**Classical Musicians Honoured by issue of stamps**

**Hindustani**




**Pandit Omkarnath Thakur(1897-1967)**

One of the greatest musicians of this century, inbued with great sensitivity for rhythm and creative mind of high order. Had a voice with total exquisite quality. He was a music composer, composed operas and also did research in Sangitha sastra and wrote many books.




**Ustad Allauddin Khan**

One of the greatest Sarod players. He played atleast 18 musical instru- ments including Sitar, Veena, Surbahar, Rabab, Sursingar. Also Sang and taught classical music. Specializing in Dhrupad and Hori. He is from "Seria' gharana.




**Balagandharva(1888-1967)**

He charmed audiences for 50 years with his singing and acting. He played a vital role in the cultural revival of Maharastra.




**Begum Akhtar(1914-1974)**

The Queen of Ghajals' Begum Akhtar was a was a great singer of semi classical and classical music and specialized in Ghazal, Thumri and Dadra. She is also called the mother of Ghazals in the Indian sub continent. She reached legendry heights of musical excellence. She also sang in few films. This stamp issue was withdrawn shortly after issue being printed with water soluble ink.




**Bade Ghulam Ali Khan (1902-1968)**

He was a Hindustani vocalist considered to be one of the finest Ghulaindustani representatives of the Hindustani Music. He belongs to Patiala Gharana. He had a unique voice, a wide range spanning three octaves. He had written numerous compositions. He also sang for the film Mughal-e-Azam.




**Dulsa Bhaya Kag(1902-1977)**

Was a renowned poet, singer mainly spiritual and devotional, freedom fighter and social reformer

**Chembai Vaidyanatha Bhagavathar (1.9.1896-16.10.1974)**

Was a top ranking Carnatic Music Singer from Palakkad. The music critic 'Reolus' describes him as 'the musician who has meant the most to Carnatic Music in the first 50 years of the 20th century'.





# టాస్క్ మాష్టర్ యమ్మెస్

– వి.యస్.యన్. మూర్తి




విశాఖవాసులకే కాక దాక్షిణాత్య రాష్ట్రాలలో సంగీతసంస్థలకూ, సంగీత కళాకారులకు విశాఖ మ్యూజిక్ అకాడమి అంటే యమ్మెస్ శ్రీనివాస్ అనే ఒక గుర్తింపు.మరొకరకంగాదేశంలోపలుచోట్లబ్రిడ్జ్ఆటంటే విశాఖనుండి యమ్మెస్ శ్రీనివాస్ తలపుకు రాకతప్పదు. అంతేకాదు కార్యనిర్వహణాదక్షత, నిబద్ధత, సౌశీల్యత, స్నేహశీలత, పరోపకారేచ్ఛ విషయాలు నలుగురిలో వస్తే, ముందుగా మాటలాడుకునేది యమ్మెస్ గురించే. ఒక సంగీతసంస్థకు సుమారు నాలుగు దశాబ్దాలపాటు, కార్యదర్శిగా విజయవంతంగా నిర్మాణాత్మకపథంలో నడిపించడం అంత సామాన్యమైన విషయం కాదు. సుమారు ఐదారు సంవత్సరాల క్రితంవరకూ ఈ అంతర్జాల మాయాజాలం సహాయం లేని రోజుల్లో, ప్రతినెలా ప్రతీ సభ్యుని తలుపుతట్టి ఆహ్వానాన్ని అందించి సంవత్సరచందా 200రూ కోసం ఎన్నిమార్లో తిరుగుతూ, సభ్యుల సంఖ్యను పెంచడమన్నది అంత సులభమైన పనీ కాదు. ఇష్టపడి కష్టపడుతూ, తన శ్రమనూ, సమయాన్నీ, కొన్నిసమయాలలో ధనాన్నీ, సంవత్సరాల తరబడి వెచ్చించడానికి మనసు కష్టపెట్టు కోకుండా ఇష్టపడుతూ, ఒకసంస్థకు సేవ చేయడం అనితరసాధ్యమూ, ప్రశంసనీయమూ. శ్రీమతి కోమాలో ఆస్పత్రిలో గదిలో ఉన్నవేళ కూడా, సంస్థ వార్షికోత్సవ వ్యవహారాలను బయట కుర్చీలో కూర్చొని ఆయన చక్కదిద్దడం విశాఖ ప్రజలకు తెలుసు. ఇతర సభ్యులకు బాధ్యత నీయడం సుళువైనపనే, కాని కాస్త అటుయిటు అయితే కథను నడిపించడం క్లిష్టతరమైపోతుందన్న నమ్మికతో, సాధ్యమైనంత వరకూ ప్రతిపనీ స్వయంగా చేసుకోవడం యమ్మెస్ మార్కుపని. సంస్థ ఆర్థికపరిస్థితి అధోగతిలోనున్నవేళ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి, విరమించే సమయానికి నూతన కార్యవర్గానికి నిర్వహణకు యిబ్బందిలేని పరిస్థితి చేకూర్చడం యమ్మెస్ మార్కు పనితనం. ముఖపరిచయస్తులను వదలిపెట్టక, అలాగని బలవంతపెట్టకుండా సంస్థకు ఆర్థికంగా హార్దికంగా సహాయం చేసేలా చూడడం ఈ జ్ఞానికి వెన్నతోపెట్టిన విద్య.

అకాడమీ కార్యదర్శిగా వార్షికోత్సవ వేడుకలు సుసంపన్నమైన మరుచటినెలనుండే తరువాత వార్షికోత్సవానికి కళాకారులను సంప్రదిస్తూ, మరొకపక్క నిత్యసాధనతో బ్రిడ్జ్ స్పర్థలలో గట్టిపోటీలను ఎదుర్కుంటూ, సవ్యసాచిత్వం నెరపడం ఈ నిరంతర శ్రామికునికే చెల్లు. తన స్నేహవర్గంలో ఎవరికి ఏ

విధమైన సహాయం అవసరమని తాను గుర్తించినా, ఎవరిద్వారానైనా తెలిసినా అభయహస్తం ఈయడమేకాక ఆ అవసరం తీరిపోయిందని తెలిసేవరకూ నిద్రపోని మానవతావాది ఈ ఏడుపదులుదాటిన యువకుడు. కొండ మీదపడిపోతుందన్నా చలించక, బెదరక ఎదురునిలవడం ఈ విశాఖ నక్షత్రజాతకుని లక్షణం. అకాడమి నెలవారీ కార్యక్రమాలలో తన నిర్వహణాకాలంలో ఎన్నోమారులు “శ్రీరాములు మొదలు – చిత్తగించవలెను” వరకూ తానే ఇంకెవరిపైనా ఆధారపడకుండా నిర్వహించిన సందర్భాలు లేకపోలేదు. దేనికైనా సమర్థుడే ఈ వ్యవహారవేత్త. చేసినంతకాలం విశాఖ మ్యూజిక్ అకాడమికి కార్యదర్శిగా అవధులమేరకు సేవచేసి, సంగీతప్రపంచంలో అకాడమికి ఒక ప్రత్యేక గౌరవంకల్పించి, ఆర్థికంగా పటిష్ఠతను చేకూర్చి, తనకు తానుగా స్వచ్ఛందంగా పదవీవిరమణ చేయబూనిన ఈ కార్యకర్త నిర్ణయం సంగీతజ్ఞులకు, రసజ్ఞులకు బాధాకరమైనా, అభిలషణీయం. వయసు ఎనిపదులవద్దకు చేరుతూన్నవేళ ఆరోగ్య పరిరక్షణ, తన తరువాత అకాడమిని మరింత శ్రద్ధగా నడిపించగలిగే సారథికి పగ్గాలను అందీయడం, రెండూ ముఖ్యమైనవే. ఈ ఆలోచనతో తాను ఆ బాధ్యతను దక్షతగలిగిన వారికి అందించి, అవసరమైనచోట అండగా నిలిచి యుండగల నిర్ణయాన్ని తీసుకొన్న శ్రీ యమ్మెస్ శ్రీనివాస్ అభినందనీయుడు. “టాస్క్ మాష్టర్” గా అందరి హృదయాలలో స్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న ఈ మహనీయుడు ఆయురారోగ్యాలతో నిత్యనూతనంగా తన విశ్రాంతజీవనాన్ని గడపాలని కోరుకుందాం.

## శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యస్వాముల శతజయంతి సంస్మరణ సంగీతోత్సవం





వరంగల్లులో 13-10-2024 సాయంకాలం శ్రీ గీతాభవనంలో భక్తి శ్రద్ధలతో జరిగింది. శ్రీవారి శిష్యప్రశిష్యులు ఇందు అనేకులు పాల్గొన్నారు.

సర్వశ్రీ ఎన్.సిహెచ్. బుచ్చయాచార్యులు, ఎన్.సి. కౌశిక్ కల్యాణ్, ఎన్.సి. శాంతిశ్రీ, కె. తుషార పూర్ణవల్లి, కె. రాధారుక్మిణి గారలు కృష్ణమాచార్యుల వారి సంగీత కృతుల బృందగానాన్ని సమర్పించి వారిని గుర్తు చేశారు. కృతులలోని సాహిత్య విలువలను సంగీతపు సొగసులను శ్రీమాన్ డా. ముడుంబై నరసింహరంగాచార్యులు వారు సోపపత్తికంగా వివరించారు. శ్రీ కె. సుబ్రహ్మణ్యేశ్వరరాజు వయోలిన్ పై శ్రీ ఏడిద భీమశంకరం మృదంగంపై సహకరించారు.

# సంగీత సభల కార్యకలాపములు - 'విహారి'

## శ్రీ విజయ త్యాగ రాజ సంగీత సభ మరియు శ్రీ కంచి కామకోటి శంకరమఠం విశాఖపట్నం



వారి నిర్వహణలో, కీ.శే. శ్రీమతి సిస్ట్లా వసుంధరాదేవి గారి దివ్య సంస్మరణ సందర్భంగా "వసుంధర సంగీత బృందం " సభక్తికము గా శంకర మఠం, AC ఆడిటోరియం నందు 15-9-2024 తేదీ ఆదివారం నాడు సమర్పించిన విదుషి శ్రీమతి R.కుసుమకుమారి గాత్ర సంగీత కచేరి ఆద్యంతం వీనుల విందుగా జరిగింది.

ముందుగా జరిగిన 'జ్యోతిప్రజ్వలన' కార్యక్రమంలో "వసుంధర భక్తి సంగీత బృందం" తరపున శ్రీమతి రోహిణి గారు, శ్రీమతి లలిత చంద్రశేఖర్ గారు, శ్రీమతి కుసుమ కుమారి గారు పాల్గొన్నారు.

అనంతరం శ్రీమతి R. కుసుమ కుమారి గాత్ర సంగీత కచేరి ప్రారంభమయినది. ముందుగా 'వలచివచ్చి నవరాగమాలిక ఆదితాళం' వర్ణంతో కచేరీని ప్రారంభించారు.

అనంతరం 'అభోగి రాగంలో శ్రీమహాగణపతే' కీర్తన, సావేరి రాగంలో 'ఎందు బోదురా', ప్రధానాంశంగా కళ్యాణి రాగంలో 'ఏతావునరా' త్యాగరాజ స్వామి వారి కీర్తన వినిపించారు. చివరిగా ద్విజావంతి లో 'గోవింద మురహర' అన్న భజన్ తో కచేరీని ముగించారు.

శ్రీమతి కుసుమకుమారి ఆలపించిన సావేరి రాగం, కళ్యాణి రాగం, వాటిలో, నెరవు, స్వర కల్పన మనోరంజకం సాగింది. ఈ కచేరి కి వయొలిన్ పై శ్రీ పార్థివ, మృదంగం పై శ్రీ సుసరాపు సుబ్రహ్మణ్యం చాలా హృద్యంగా సహకారాన్ని అందించారు.

వసుంధర భక్తి బృందం తరపున శ్రీమతి లక్ష్మి గారు మాట్లాడుతూ మంచి మనోధర్మం తో రాగాలాపన, స్వర కల్పన, భావయుక్తంగా కీర్తనలను పాడారని విదుషి.కుసుమకుమారిని కొనియాడారు. అలాగే కళాకారులు ముగ్గురూ కూడా ఒకరిని మించి ఒకరు ప్రావీణ్యం తో కచేరీ ప్రదర్శించారని ప్రశంసించారు.

శ్రీమతి లలిత చంద్రశేఖర్, శ్రీమతి లక్ష్మి గారు, వారి గురువు గారు కీ.శే. శ్రీమతి వసుంధరాదేవి గారి యొక్క సంగీత శైలి, ఆమె యొక్కమంచి వ్యక్తిత్వం గురించి సభికులకు వివరించి మనసారా గుర్తుచేసుకున్నారు.

సభ కార్యదర్శి శ్రీ చాగంటి లక్ష్మణేశ్వర శర్మ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం, శ్రీమతి లక్ష్మి, వసుంధరా సంగీత బృందం వారు, వారి గురువు గారైన కీ.శే. వసుంధరా దేవి గారి సంస్మరణ సంగీత కచేరీని విజయత్యాగ రాజ సంగీత సభ ద్వారా అందించు నందులకు, వారికి అనేక ధన్యవాదాలు తెలియచేసారు.

కళాకారులను కమిటీ సభ్యులు యధోచితంగా సత్కరించారు.

అనంతరం, ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం నుండి ఇటీవలే మృదంగం లో 'A' GRADE పొందిన మృదంగ విద్వాన్ శ్రీ సుసరాపు సుబ్రహ్మణ్యంని సభ తరపున శ్రీ అయ్యగారి భుజంగరావు, శ్రీ మంథా జ్వాలా ప్రసాద్ శాలువతో సత్కరించారు.

**యం. జే. ప్రసాద్**

# శ్రీ సద్గురు సంగీత విద్వత్ గానసభ, వరంగల్



సర్వశ్రీ మైలవరపు గౌతమ్ శర్మ గాత్రం;
శ్రీ చావలి శ్రీనివాస్ : శ్రీ ఏడిద భీమశంకర్;
సుదర్శన ఆచార్యులు సహకారాలు.

41వ నెలవారీ సంగీత కార్యక్రమము తేది29-9-2024 ఆదివారము ఉదయం 10 గం. నుండి జరిగింది మొదటగా శ్రీ బండారు శేషగిరిరావు (భద్రకాళీ దేవాలయ ప్రధాన అర్చకులు)జ్యోతి ప్రజ్వలన చేసి, గాత్ర కచేరి చేశారు. తరువాత శ్రీ మైలవరపు గౌతమ్ శర్మ కర్ణాటక గాత్రం కచేరి వీనులవిందు గా జరిగింది. అనంతరము స్థానిక కళాకారులు వినాయకునిపై కీర్తనలు గానం చేశారు.
















# ఘనంగా రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ ద్వితీయ వార్షికోత్సవం.







విజయనగరం రోటరీ క్లబ్ కమ్యూనిటీ ప్రాజెక్టు లో భాగంగా ద్వారం నరసింగ రావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సొసైటీ ద్వారా కొత్తగ్రహారంలో నడుస్తున్న రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ 2వ వార్షోత్సవం శనివారం రాత్రి రోటరీ కమ్యూనిటీ హాలులో ఘనంగా జరిగింది. ప్రఖ్యాత సంగీత విశ్లేషకులు కాందూరి గోపీకృష్ణాచార్యులు, దేవకి, త్యాగరాజ స్వామి, దశిగి పేర్రాజుల చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకను ప్రారంభించారు. వీణ, గాత్రం, మృదంగం, గిటార్, కి బోర్డు, వయొలిన్ మొదలైన విభాగాల నుండి అకాడమీ విద్యార్థులు సాహితి, శారద, ప్రణతి వీణ కచేరీ, కామేశ్వర రావు, భాను మృదంగ కచేరీ, భరత్ సౌర్య, డాక్టర్ శ్రీకాంత్ కీబోర్డ్ కచేరీలు, లహరి, తనూజ, సాయి జ్యోత్స్న, దేవవర్షన్, రాహిత్య, నక్షత్ర ల వయొలిన్ కచేరీ, చాందినీ గిటార్, శ్రీనిధి, అనన్య, రమ్య గాత్రకచేరీ మరియు ప్రార్థనా గీతాన్ని ఆలపించారు. వార్షికోత్సవ సమావేసానికి ముఖ్య అతిథి డాక్టర్ వైజర్స్ బాలసుబ్రహ్మణ్యం చేసిన కచేరీ అందరినీ అలరించింది. చక్రవాక రాగంలో గజానన యుతం దీక్షితార్ కృతి, హరికాంభోజి రాగంలో త్యాగరాజ కృతి ఉండేది రాముడొకడు ఇత్యాది కృతులు గానం చేసారు. వయొలిన్ పై భానుహర్ష, మృదంగం పై ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి ధీటైన సహకారాన్ని అందించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ సంగీత విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ వైజర్స్ బాలసుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా వార్షికోత్సవ సభకు ఆసీనులు కాగా రోటరీ గవర్నర్ డాక్టర్ మళ్ళ వేంకటేశ్వర రావు, డి.ఎన్.ఆర్. స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షులు ఉసిరికల చంద్రశేఖర్ రావు, అకాడమీ గౌరవాధ్యక్షులు డాక్టర్ డి.వి.శ్రీకాంత్, అధ్యక్షులు అనిల్ కుమార్, రోటరీ క్లబ్ అధ్యక్షులు జి.వినోద్ కుమార్, కార్యదర్శి నాగప్రకాష్, ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి వేదికను అలంకరించి సభలో వారి వారి ప్రసంగాలను చేసారు. అకాడమీ కార్యదర్శి డాక్టర్ రాధికారాణీ అతిధులను పరిచయం చేసారు. ఆన్లైన్ పోటీ "నాదారాధన" విజేతలకు షీల్డ్లు, ప్రశంసా పత్రాలను, నగదు బహుమతులను అందజేశారు. అలాగే న్యాయనిర్ణేతలను, అధ్యాపకులు డాక్టర్ కె.ఏ.పద్మప్రియ, నిష్ఠల ఉమాదేవి, పద్మావతి శారద, రవికుమార్, వంశీకృష్ణ, భానుహర్ష, మహేశ్వర రావు, బాలాజిస్వామి, శిరీషలను సత్కరించారు. ముఖ్య

అతిథిని, సభ్యులు, సంగీతాభిమానులు అతిథులు కలిసి ఘనంగా సత్కరించారు. రోటరీ క్లబ్ తరపున ముఖ్య అతిథిని వొకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు తో సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిది మాట్లాడుతూ సంగీతం ప్రతీ ఒక్కరూ నేర్చుకోవాలని వయోభేదం లేదని తెలియజేసి. విద్యార్థులు ఏవిధంగా సంగీత సాధన చేయాలో తెలియజేసారు. అలాగే రోటరీ సర్వీస్ సెంటర్ తరపున 3 వయొలిన్లను అకాడమీ కి ప్రతినిధులు మెఘరాజ్ రాటి, ప్రవీణ్ కుమార్ అంచలియా చేతుల మీదుగా ప్రసిడెంట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లితండ్రులు, రొటేరియన్లు, దుర్గ బాలాజీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కాపుగంటి ప్రకాష్, విజయభావన కార్యదర్శి డాక్టర్ ఎ .గోపాలరావు, రమణమూర్తి, మొదెకుర్తి శ్రీనివాస రావు, సూర్యలక్ష్మి, అప్పలస్వామి, మురళీకృష్ణ, జ్యోతి బచావత్, ఉమా బాలాజీ, కోశాధికారి గుండ చినవీరభద్ర రావు, డాక్టర్ రఘురాం సంగీతాభిమానులు పాల్గొన్నారు... ఈ సందర్భంగా దేవకీ మ్యూజిక్ అకాడమీ కి 25 వేల రూపాయలు విరాళం అందించగా చొదిమెళ్ళ గిరిజాకుమారీ స్మృత్యర్థం వారి కుమారులు డాక్టర్ రఘురాం ' నాదారాధాన ' పోటీలకు గాను గత సంవత్సరం లాగా లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది.

– డాక్టర్ మండపాక రవి


## విశాఖ జిల్లా దేవీపురంలో దేవీ నవరాత్ర ఉత్సవాలు







6-10-2024 ఆదివారం సాయంత్రం విశాఖ జిల్లా దేవీపురంలో దేవీ నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా... నిర్వాహకులు "వీణావాద్యరత్న" ద్విభాష్యం నగేష్ బాబు వీణ కచేరి ఏర్పాటు చేశారు. నగేష్ బాబు అమ్మవారిని స్తుతిస్తూ సింధు కన్నడ రాగంలో త్యాగరాజ కృతి " ననుగన్న తల్లి నా భాగ్యమా ", ముత్తయ్య భాగవతార్ కృతి అమృతవర్షిణి రాగంలో "సుధామయి సుధా నిధి" మరియు అన్నమాచార్య కీర్తనలు, లలిత పాశ్చాత్య సంగీత అంశాలను వీణ పై ప్రదర్శించి శ్రోతలను ఆకట్టుకున్నారు. వీణపై వీరు పలికించిన పాశ్చాత్య సంగీతానికి శ్రోతలు ఉర్రూతలూగి నృత్యం చేయడం గమనార్హం. వీరికి మృదంగంపై రాజమండ్రి కి చెందిన శ్రీ కె యోగీష్, తాడేపల్లి గూడానికి చెందిన శ్రీ సరస్వతుల హనుమంతరావు ఘటంపై సహకరించారు. కళాకారులను దేవీపురం శ్రీ విద్యా ట్రస్ట్ నిర్వాహకులు సత్కరించారు.




## హైందవ సంస్కృతి - వైజ్ఞానికత

హైందవ సంస్కృతి – వైజ్ఞానికత శ్రీ కప్పగంతు రామకృష్ణ మహోదయులు రచించిన ఈ పుస్తకాన్ని 06.10.2024 ఉదయం తిరుమల బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన సింహవాహన సేవకు ముందుగా తి.తి.దే కార్యనిర్వహణ అధికారి శ్రీ జె. శ్యామలరావు ఆవిష్కరించారు.

పుస్తకావిష్కరణ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి శ్రీ శ్రీనివాసవర్మ, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి.ఎల్ ఎన్ చక్రవర్తి, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి కూడా పాల్గొన్నారు.

(ఆవిష్కరణ ఫోటో టైటిల్ పై)



**భారతీయకళాసమితి, హైదరాబాద్**

శ్రీవిద్యాపీఠం, దిల్ సుఖ్ నగర్ లో 10.1024న

కుమారి సి. సంజన గాత్రకచేరి.

శ్రీమతి అచ్యుతకుమారి వైలన్,

శ్రీ అనిల్ కుమార్ మృదంగం.



శ్రీ బాలసాయి, చెన్నై, వేణువు

కాకినాడలోని గోశాలలో

బృందం కచేరీ



**కొణికి శ్రీనివాస శర్మ బృందం**

**నాదార్చన**

భద్రకాళి దేవాలయం..

11.10.24

# కూచిపూడి కళా క్షేత్రం, మల్కాజిగిరి



లో శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ పసుమర్తి శేషబాబుగారు ఏర్పాటుచేసిన సంగీత కార్యక్రమంలో భాగంగా అక్టోబరు 5వ తారీఖున శ్రీమతి చివుకుల మాధవి కచేరీ జరిగింది. మృదంగంపై శ్రీ జనార్ధన్ వయొలిన్ పై శ్రీ షణ్ముఖ సహకారం అందించారు.

ముందుగా శ్రీ నారాయణ తీర్థ తరంగం – హంసధ్వని రాగం, జయజయ స్వామిన్ – ఖండచాపు తాళం. అన్నపూర్ణే విశాలాక్షి – సామరాగం – దీక్షితార్ – ఆదితాళం, శ్రీ గాయత్రి – వలజి – ఓగిరాల రాఘవశర్మ – ఆదితాళం, మామవతు శ్రీ సరస్వతి – హిందోళ – మైసూర్ వాసుదేవాచార్ – ఆదితాళం, కాశీవిశాలాక్షి – పూర్వికళ్యాణి – దీక్షితార్ – రూపంక. జయజయ దుర్గ – దుర్గారాగం – నారాయణతీర్థ తరంగం – ఆదితాళం మొదలగు అంశాలు వినిపించారు.

# మైసూర్ దత్తపీఠ ఆస్థాన విద్వన్మణులుగా సర్వేపల్లి సోదరీమణులు





నెల్లూరు నివాసులు, డాక్టర్ సర్వేపల్లి అజయకుమార్ డాక్టర్ శ్రీమతి డాక్టర్ లక్ష్మీశారదల కుమార్తెలు సంగీత విద్వాంసులు కుమారీలు డా॥ సర్వేపల్లి శ్రేయ, (డా॥)రాజలక్ష్మిలు భవ్య సమారోహంలో శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి, శ్రీశ్రీశ్రీ దత్తవిజయానందతీర్థ స్వామి సన్నిధానాన గౌరవ అతిథి తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా 12.10.2024 న ఆస్థాన విదుషీ మణులుగ బిరుదు ఫలకాన్ని అందుకొన్నారు. శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి స్వయంగా పట్టు శాలువతోను సువర్ణ హారంతోను ఇద్దరిని ఆశీర్వదించారు.

ఇటీవలే కాకినాడ శ్రీరామసమాజ 130వ గణపతి సంగీత హరికథానాట్య ఉత్సవాలలో వీరు సర్వజనామోదమైన గాత్ర సభతో అలరించారు. గానకళ వారికి అభినందనలు ఆశీస్సులు అందిస్తున్నది.

# సరస్వతీ గానసభ (రి), కాకినాడ

సరస్వతీ గానసభ (రి), కాకినాడ. వారి 121వ వార్షిక సంగీత నృత్యోత్సవాలలో మొదటి విడత 03-10-2024, గురువారం నుండి 06-10-2024, ఆదివారం వరకూ స్థానిక సూర్యకళా మందిరంలో ఎంతో వైభవంగా జరిగాయి.

తొలి రోజున సాయంకాలం 5-30 గం:లకు వెంటూరి రామారావు బృందం వారి నాదస్వరంతో మంగళప్రదంగా సంగీత కార్యక్రమాలకి శ్రీకారం చుట్టడం జరిగింది

కార్యక్రమాలకు ఆరంభం పలుకుతూ, సంస్థ అధ్యక్షులు శ్రీ K.V.S. ఆంజనేయమూర్తి విచ్చేసిన శ్రోతలను ఉద్దేశించి క్లుప్తంగా ప్రసంగించారు. తరాల చరిత్ర కలిగిన ఈ సంగీత సభ కాకినాడకే గర్వకారణమని చెబుతూ, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి కార్యనిర్వహకులమైన తామందరమూ కలిసి సభలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రేక్షకులు సభలకు రావడం రానురానూ తగ్గిపోతోందని అన్నారు. ఈ కళలను బ్రతికించుకోవడం సమాజం చేతిలోనే ఉందని చెబుతూ, వీలయినంత ఎక్కువగా జనం హాజరై ఈ నాలుగు రోజుల కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

03-10-2024, గురువారం నాడు మొదటి రోజు కార్యక్రమం: శ్రీ వడలి ఫణినారాయణ్, హైదరాబాద్ వీణ కచేరి. శ్రీ మహదాసు ఏడుకొండలు, విజయనగరం -మృదంగం, శ్రీ సరస్వతుల హనుమంతరావు, తాడేపల్లిగూడెం -ఘటం. సంస్థ కార్యదర్శి శ్రీ పేపకాయల రామకృష్ణ కళాకారులను వేదిక మీదకు ఆహ్వానించారు.




ముందుగా సంప్రదాయాన్ని అనుసరించి దీపారాధన చేశారు. ఇందులో అధ్యక్ష కార్యదర్శులతో పాటు ఆనాటి కళాకారులు, మరియు సంస్థ జీవితకాలపు చైర్మెన్ శ్రీ కొమ్మిరెడ్డి శ్రీరామ నరసింగరావు, ఉపాధ్యక్షులు శ్రీ లక్కరాజు సత్యనారాయణ (టిక్కు), సహాయ కార్యదర్శి శ్రీ సి. సత్యనారాయణ, మరియు కార్యవర్గ సభ్యులు సర్వశ్రీ సి. రంగనాథరావు,వి. ఆనంద్, పి. సుబ్రహ్మణ్యం, జి. కాశీ విశ్వనాథం, బి.వి. భాస్కరరావు, శ్రీమతి చావలి సూర్యకుమారి పాల్గొన్నారు.

కళాకారులను సహాయ కార్యదర్శి సి. సత్యనారాయణ సభకు పరిచయం చేసిన తరువాత, 6-30 నిముషాలకు కచేరీ ప్రారంభమైంది. ఫణినారాయణ్ మాట్లాడుతూ, తాను కాకినాడ వాడినేననీ, తానూ ఈ గానసభలో ఒక ప్రేక్షకునిగా ఎన్నో కార్యక్రమాలను చూశాననీ, ఈనాడు అంత ప్రతిష్ఠాత్మకమైన వేదికపై తాను కచేరీ చెయ్యడం తనకెంతో సంతోషంగా ఉందనీ అన్నారు. ఈ నవరాత్రుల సందర్భంగా అమ్మవారిపై కీర్తనలు

వాయించి ఆమెకు 'స్వరార్చన' చేస్తానని అన్నారు.

మొదటిగా "వినాయకుని వలెను బ్రొవవే" అంటూ కంచి కామాక్షిదేవిని స్తుతిస్తూ మధ్యమావతి రాగంలో త్యాగరాజస్వామివారు చేసిన కీర్తనతో కచేరీ ప్రారంభం చేశారు. తరువాత "శ్రీ సరస్వతీ నమోస్తుతే" అనే దీక్షితర్ వారు ఆరభిలో రచించిన కీర్తనను జనరంజకంగా వినిపించారు.

ఆ తరువాత ముత్తయ్య భాగవతార్ విజయనాగరి రాగంలో కూర్చిన "విజయాంబికే" అనే అరుదుగా వినే కీర్తన, ఆపై వరుసగా, హిందోళ రాగంలో పాపనాశం శివన్ రచన..."సామగానలోలే", ముత్తయ్య భాగవతార్ కీరవాణిలో కూర్చిన "అంబ వాణి నన్ను ఆదరింపవే", కానడ రాగంలో స్వాతి తిరునాళ్ వారి "మామవ సదా జనని"అంశా లను రసిక హృదయాలు రంజిల్లేట్టుగా వినిపించారు.

తరువాత ప్రధానాంశంగా శంకరాభరణం రాగంలో శ్యామశాస్త్రివారి "సరోజదళనేత్రి" వినిపించారు. ఆపై శుద్ధధన్యాసి రాగంలో "హిమగిరి తనయే" వినిపించి, చివరగా "భాగ్యదలక్ష్మీ బారమ్మా" అనే పురందరదాస కృతితో కచేరీ పూర్తి చేశారు.

ఫణినారాయణ్ గారికి వీణ వాయించడంలో ఉన్న ఒడుపు ప్రశంసనీయమైనది.

మృదంగంపై ఏడుకొండలు, ఘటంపై హనుమంతరావు గారలు రసజ్ఞులు మెచ్చుకునేలా సహకరించారు. కచేరీకి వచ్చిన శ్రోతలు మంచి కచేరీ విన్నారు.

## 04-10-2024, శుక్రవారం (రెండవరోజు)

శ్రీమతి శ్రీరంజని కొడంపల్లి, కొచ్చిన్-- గాత్రం శ్రీ మావుడూరి సత్యనారాయణ శర్మ, ఆముదాలవలస – వయోలిన్శ్రీకె.సద్గురుచరణ్,విజయవాడ--మృదంగం శ్రీ సరస్వతుల హనుమంతరావు, తాడేపల్లిగూడెం -- ఘటం




అద్భుతమైన గాత్ర ధర్మంతో కచేరీ ప్రారంభం నుండి చివరి వరకుసాగగా, శ్రోతలందరూ మంత్రముగ్ధులయ్యారు. 6-30కి దీపారాధన అనంతరం కళాకారులను సంస్థ కార్యదర్శి శ్రీ పేపకాయల రామకృష్ణ సభకు పరిచయం చేశారు.

శ్రీమతి శ్రీరంజని "చలమేల చేశావు" అనే నాటకురంజి వర్ణంతో ప్రారంభించి, "సిద్ధివినాయకం సేవేహం" అంటూ మోహనకల్యాణి రాగంలోని ముత్తయ్య భాగవతార్ కీర్తనను ఎంతో భక్తి ప్రపత్తులతో ఆలపించారు.

తరువాత వసంత రాగంలో "సీతమ్మ మాయమ్మ", కుంతల వరాళి రాగంలోని "భోగీంద్ర శాయినం" పాడి శ్రోతలను రంజింపచేశారు అటు తర్వాత ఉప ప్రధానాంశంగా తోడి రాగంలోని త్యాగరాజుల వారి "రాజు వెడలె చూతాము రారే" అనే కీర్తనను ఎంతో విస్తారంగా గానం చేశారు. అనంతరం

అయ్యప్ప స్వామి మీద ఒక మళయాళ భక్తి గీతం ఆలపించాక, "స్వామినాథ పరిపాలయమాం" అనే దీక్షితర్ వారి కీర్తనను నాట రాగంలో వినిపించారు.

ప్రధాన అంశంగ "స్వర రాగ సుధ".. శంకరాభరణం రాగంలో అద్భుతంగా గానం చేశారు. ఆమె ప్రతిభా పాటవాలు ఎంతటివో ఈ కీర్తనను విన్నవారికి అర్థమయింది. చివరిగా పాపనాశం శివన్ రచన "ఎన్న దవం షీదనై" కాపి రాగంలో పాడి, దేశ్ రాగంలో కూర్చిన తిల్లానాతో కచేరీ ముగించారు.

ఈ కార్యక్రమానికి శ్రోతలు అధిక సంఖ్యలో వచ్చారు. శ్రీమతి లక్కరాజు శేషకుమారి సంగీత పాఠశాల విద్యార్థులు పాల్గొని మంచి సంప్రదాయానికి తెరతీశారు.

### 05-10-2024, శనివారం (మూడవరోజు)

ఈ తరం గాయకులలో మొదట వరుసలో వుండే వారిలో ఒకరైన విద్వాన్ సాకేత్ రామన్, చెన్నై గారి గాత్ర కచేరీ సరిగ్గా 6-30 కి ప్రారంభం అయింది. ఒక పదిహేను నిమిషాలయ్యేసరికి హాలు శ్రోతలతో కళకళలాడింది. ఆ వచ్చిన శ్రోతలు చివరిదాకా అలాగే ఉన్నారంటే కచేరీ ఎంత జనరంజకంగా సాగిందో అర్థమవుతుంది.

"శ్రీ సరస్వతీ నమోస్తుతే శారదే" అంటూ సరస్వతి రాగంలో జి.యన్.బి రచించిన కృతితో కచేరీ ప్రారంభం చేసి, తరువాత నాగ గాంధారి రాగంలో "సరసిజనాభ సోదరి" అనే దీక్షితర్ వారి కృతి ఆలపించారు.

"ఓంకారాకారిణి" అనే బాలమురళీకృష్ణగారు లవంగి రాగంలో కూర్చిన కీర్తనను ఎంతో భావయుక్తంగా ఆలపించారు. రాగాలాపన, స్వరకల్పన, అలాగే తారస్థాయిలో వారు కనపరచిన గాత్ర విశిష్టత శ్రోతలను మైమరపించాయి.

ఆ తరువాత విలంబిత కాలంలో ఆనందభైరవి రాగంలో పాడిన "మరి వేరే గతి ఎవ్వరమ్మ" అనే శ్యామశాస్త్రి కృతి, తరువాత మనోరంజని రాగంలో పై కాలంలో "అటు తాకరదని" అనే త్యాగరాజ కీర్తన శ్రోతలకు ఆనందాన్ని కలుగచేశాయి.




ఇక ప్రధానాంశంగా కల్యాణి రాగంలో "అమ్మ రావమ్మా" అనే త్యాగరాజ కీర్తనని వీనుల విందుగా గానం చేశారు. కొమందూరి కృష్ణగారు వయోలిన్ పై చాలా చక్కని సహకారం అందించారు.శ్రీ కె.సద్గురచరణ్ -మృదంగం, శ్రీ ఎమ్.హరిబాబు ఘట సహకారాలు ప్రశంసాపాత్రమయ్యాయి. చక్కని తనియావర్తనం అయిన తరువాత "చరణములే నమ్మితి" అనే భద్రాచల రామదాసు కీర్తన కాపి రాగంలో వినిపించారు. చివరగా "అంతర్యామి అలసితి", "ముద్దుగారే యశోద" అనే రెండు అన్నమాచార్య కీర్తనలు పాడి, లాల్గుడివారి తిల్లానాతో కచేరీ ముగించారు. సద్గురుచరణ్, హరిబాబు గార్లు మృదంగం పై,

ఘటం పై చక్కని సహకారం అందించారు. ఎంతో చరిత్ర కలిగిన సరస్వతీ గానసభ వేదికపై తాను కచేరీ చెయ్యడం చాలా ఆనందాన్ని కలిగించిందని, అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలనీ సాకేత్ రామన్ అన్నారు.

**06-10-2024, ఆదివారం (నాల్గవరోజు)**



శ్రీ బి.వి.ఆర్. శర్మ మరియు బృందం, విజయవాడ వారిచే 'పద్మావతీ పరిణయం' నృత్య రూపకం వేదిక నిండుగ కన్నుల పండువుగ అన్నట్టు జరిగి ప్రేక్షకుల మనసుల్ని దోచుకుంది. కూచిపూడి సంప్రదాయ పద్ధతిలో చేసిన ఈ నృత్య ప్రదర్శనను ప్రేక్షకులందరూ రెండు గంటల పాటు మైమరచిపోయి తిలకించారు.

భృగుమహర్షిముల్లోకాలసంచారం, వైకుంఠంలో శ్రీ మహా విష్ణువు భృగు మహర్షి అహంకారాన్ని చిదిమివేయడం దగ్గర్నుంచి వివిధ ఘట్టాలతో కూడిన శ్రీనివాసుని కల్యాణ గాథను అద్భుతంగా మలచి, వేదికపై మనోహరంగా నృత్య రూపకంగా ప్రదర్శించారు. నారదుడు, ఆకాశరాజు, రాణి ధరణీ దేవి, వకుళమాత, పద్మావతి, ఆమె సఖులు, ఎరుకల సాని, శ్రీనివాసుడు మొదలైనవారు తమ పాత్రలను కళ్ళకు కట్టినట్టు పోషించారు. అలాగే, గరుత్మంతుడు, నంది, మదపుటేనుగు మొదలైన పాత్రలు కూడా ప్రేక్షకులను సమ్మోహన పరిచాయి. ముఖ్యంగా పద్మావతి పాత్రధారిణిలో లక్ష్మీకళ ఉట్టిపడింది.

**– సి.యస్.**

## సద్గురు సన్నిధి - రాజమండ్రి



సద్గురు సన్నిధి–రాజమండ్రి వారి నెలవారీ ఉత్సవాలలో విద్వాన్ డా.దుర్గాప్రసాద్ మరియు వారి కుమార్తె భమిడిపాటి వీణాధరి ల వీణా యుగళ కచేరి ది.6.10.2024న జనరంజకంగా జరిగింది. భైరవి అటతాళ వర్ణంతో ప్రారంభించి హంసధ్వనిలో వీణకుప్పయ్యర్ రచన "వినాయక"; రీతిగౌళలో "జనని నినువినా" ; అనురాగములేని–సరస్వతి; నళినకాంతిలో "మనవి ఆలకింప"; ప్రధానాంశంగా కీరవాణిలో 'అంబవాణి' ని విశేషంగా భాసింపజేసి ఖమాస్ జావళి, మీరా భజన్ తో ముగించారు. శ్రీ కందుల అనిల్ కుమార్ మృదంగంపై,శ్రీ రాయప్రోలు బాలదినకర్ ఘటంపై అనుగుణమైన సహకారం అందించారు.

# పాపనాశం శివన్ స్మారక పురస్కారం అందుకొన్న "సాకేతరామన్"



చెన్నై పాపనాశం శివన్ రసిక సంఘం, నారదగాన సభ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన శివన్ 134వ జయంతి ఉత్సవాలలో భాగంగా 26 సెప్టెంబరు 2024 న సద్గురు జ్ఞానానంద హాలు నందు జరిగిన కార్యక్రమంలో 'సంగీత కళా ఆచార్య' డా. గీతారాజన్ ముఖ్య అతిథిగా క్లీవ్ లాండ్ వి.వి. సుందరమ్ విశిష్ట అతిథిగా పాల్గొనగా విద్వాన్ యస్. సాకేతరామన్ గారికి "శివన్ సాయి సెల్వర్" బిరుదు పురస్కారం జరిగింది. తనకు జరిగిన బిరుదు సన్మానానికి శ్రీ సాకేతరామన్ కృతజ్ఞతలు తెలుపారు.

అనంతరం జరిగిన సాకేతరామన్ సంగీత కచేరీకి సర్వశ్రీ హెచ్.ఎన్. భాస్కర్, ఎన్.సి. భరద్వాజ్, డా.యస్. కార్తీక్ (ఘటం) సహకారాలు అందించారు. 27న విదుషి డా. కె. గాయత్రి గాత్ర కచేరీకి విదుషి దీపికా వెంకటరామన్, ప్రవీణ్ శర్మ సహకారాలు అందించారు.

28న విద్వాన్ షేర్తాలై డా. కె.న్. రంగనాథ వర్మ గాత్ర సంగీత సభ జరిగింది. చిదంబరం జి. బద్రీనాథ్, షేర్తాలై ఆర్. అనంతకృష్ణన్ గారలు సహకరించారు. 1-10-2024 పాపనాశం శివన్ సంస్మరణ కార్యక్రమం భారతీయ విద్యాభవన్ సహకారంతో జరిగింది. కలై మామణి శ్రీ కె.యన్. రామస్వామి శివన్ పాండిత్య విశేషాలను గురించి ప్రసంగించారు.



అనంతరం జరిగిన విదుషి శ్రీ రంజనీ సంతానగోపాలన్ గాత్ర కచేరికి విద్వాన్ సాయిరాకేష్ వైలన్ పై యన్.సి. భరద్వాజ్ మృదంగంపై, సునీల్ కుమార్ కంజిరపై సహకరించారు.




**9.10.2024న నడక్కావు భగవతి దేవాలయం, త్రిపురాంతకం నందు ఆనంద్ కె. రాజ్, త్రిసూర్ వారి సంగీత కచేరి.**




ఈ మధ్య జరిగిన శ్రీరామపాద భాగవతార్ (చెన్నై) వారి భగవన్నామ సంకీర్తనా హారం.
ఇందులో వందల మంది భక్తులు పాల్గొన్నారు.

# సంగీత లహరి, రాజమహేంద్రవరం



సంగీత లహరి, రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో 29.9.2024 ఆదివారం శ్రీ మల్లాది నరసింహారావు (విజయశంకర ప్రభుత్వసంగీత నృత్యపాఠశాల, గాయక బోధనసహాయకులు)వారి గాత్రసంగీత సభ సావేరిరాగవర్ణం తో ప్రారంభమై, వాతాపిగణపతిం, కృపాలవాలవాల కళాధర శేఖర, అనాధుడనుగాను, ఈశ్వరి రాజేశ్వరి....; ఏకామ్రనాథాయనమస్తే – ముఖారి – దీక్షితారు వారి కృతి; కల్యాణిలో "గతినీవే" బాలమురళి గారి రచన ప్రధానాంశంగా, మరికొన్ని భక్తి ప్రధాన అంశాలు వినిపించి ప్రతిభ చూపారు. శ్రీ పురాణం గణపతి వయొలిన్ పై, శ్రీవి. నరసింహాచారి మృదంగం పై సహకరించారు.

# హిందు యువజన సంఘం, ఏలూరు




హిందు యువజన సంఘం,ఏలూరు.ఆధ్వర్యంలో 9. 2024 ఆదివారం చిIIమల్లాది శివానంద యశస్వి (మల్లాది వారి నాలుగోతరం విద్వాంసుడు) గాత్ర సభ విరిబోణి వర్ణంతో సాంప్రదాయంగా ప్రారంభమై, శ్రీమహాగణపతిం, ఏమయ్యరామ – కాంభోజి – రామదాసు కీర్తన; జగదానందకారక, అప్పరామభక్తి; ఎంతముద్దో ఎంతసొగసో; ప్రధానాంశంగ ఖరహరప్రియలో "ప్రక్కల నిలబడి" వంటి అంశాలతో సభను అలరించారు.

మరోతరానికి వారసునిగా సాంప్రదాయం కొనసాగించనున్నారని సంగీత లోకం గర్విస్తున్నది. మల్లాది సింధురాగేశ్వరి–వైలన్; మల్లాది శ్రీ అరవింద్ కార్తీక్–మృదంగం పై అనుగుణమైన సహకారం అందించారు.



**భద్రకాళి దేవీనవరాత్రమహోత్సవాలలో**

6.10.24న శ్రీ బొడ్డుపల్లి శంకరాదిత్య గాత్రసభ. బి. శ్రీ సాయిభార్గవ, కీర్తి లక్ష్మణ్ గారలు సహకారాలు.



శరన్నవరాత్రుల ప్రారంభోత్సవంలో
ది.3.10.2024న కాకినాడలో
శ్రీ చాగంటి వారి గోశాలలో
శ్రీ ద్విభాష్యం నగేశ్ బాబు వీణపై నాదార్చన.
సహకారం శ్రీ సరస్వతుల హనుమంతరావు.




(గురువాయూర్) కృష్ణమందిరం – హైద్రాబాద్ దసరా ఉత్సవాలలో భాగంగా 12–10–2024న శ్రీ చిదంబరం భాగవతార్ "నామసంకీర్తనం" జరిగింది. శ్రీ దేవన్ భాగవతార్ సహకార గానం, శ్రీ సుబ్బారావు హార్మోనియం, శ్రీ కొల్లేగాల్ గణపతిరామ్ మృదంగ సహకారాన్నందించారు.

## నవరాత్రి మండపంలో అభిలాష్ గిరి ప్రసాద్ కచేరి



తిరువనంతపురం పద్మనాభ స్వామి ఆలయం దగ్గరి మండపంలో విద్వాన్ అభిలాస్ గిరి ప్రసాద్ గాత్ర సంగీత సభ జరిగింది. ఆకాశవాణి ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేసింది. శ్రీ బోంబే ఆర్ మాధవన్ – వైలన్, శ్రీ రాజేష్ నాథ్ – మృదంగం; శ్రీ యస్. సునీల్ కుమార్ – కంజిర. ఆరభిలో "పాహి పర్వతనందిని" ప్రధానాంశంగా గానం చేశారు.



శృంగేరి శంకరమఠం, నరసరావుపేట. వారి దసరానవరాత్రమహోత్సవాలలో భాగంగా ది. 7.10.2024న శ్రీ భాగి నారాయణ శాస్త్రి సంగీత కచేరి జరిగింది.




సద్గురు సన్నిధి, రాజమండ్రి లో శ్రీ బందరు వీరబాబు క్లారినెట్ కచేరి.

# పద్మశ్రీ డా. ఎల్లా వెంకటేశ్వరరావుకు “రామవరపు విజయలక్ష్మి గ్లోబల్ మ్యూజిక్ అవార్డ్”

12 అక్టోబరున విశాఖ కళాభారతిలో విదుషి విజయలక్ష్మిగారి కుమార్తె వీణా విదుషి రామవరపు మాధురీదేవి ఈ అవార్డు అందించారు. ఈ పురస్కారం క్రింద ఒక లక్ష రూపాయల నగదు, ఏడంగుళాల పూర్తి వెండితో తయారు చేసిన వీణ జ్ఞాపికను – అభినందనపత్రాన్ని సన్మానాన్ని అందించారు. ఉత్తమ విద్యార్థి అవార్డు క్రింద స్వచ్ఛమైన 5 గ్రాముల బంగారు పతకాన్ని కుమారి ఆర్.ఎల్.పి. వైష్ణవి అందుకొన్నారు.



సద్గురువు విదుషి శ్రీమతి రామవరపు విజయలక్ష్మి సంస్మరణగా జరిగిన ఈ సభలో పురస్కారాల అనంతరం రామదాసు కీర్తనలు ఎంచుకొని శిష్యగణం స్వరనీరాజనం చేశారు.

అనంతరం డా. ఎల్లావారి “లయాన్విత సంగీతసౌరభం” లో డా. రామవరపు మాధురిదేవి వీణపై, శ్రీ మండ అనంతకృష్ణ – వేణువుపై డా. ఆర్. రవీంద్ర తేజస్వి ఘటంపై, శ్రీ ఘంటసాల సత్యసాయి మోర్సింగ్ పై సహకరించారు

విదుషి శ్రీమతి రామవరపు విజయలక్ష్మి సంగీత



స్మారక చారిటబుల్ ట్రస్టు సంస్థాపక అధ్యక్షురాలు వీణా విద్వాంసురాలు డా. రామవరపు మాధురిదేవి ప్రతిఏటా వారి తల్లిగారి సంస్మరణగా ఈ అవార్డులు లబ్ధ ప్రతిష్టులైన విద్వాంసులకు అందిస్తున్నారు. వారి సోదరుడు రవీంద్ర తేజస్వి ఇందు పాలు పంచుకొంటున్నారు.

వీరు అభినందనీయులు.









# శ్రీ సద్గురు సంగీత విద్వత్ గానసభ, వరంగల్

**శ్రీ విష్ణుభట్ల శ్రీరామచంద్రమూర్తి గారి శిష్యబృందం మరియు వరంగల్ స్థానిక కళాకారులచే శ్రీ ముత్తుస్వామి దీక్షితార్ ఆరాధనా మహోత్సవము తేది 27-10-2024**











శ్రీ సద్గురు
సంగీత విద్వత్ గానసభ


శ్రీ సద్గురు
సంగీత విద్వత్ గానసభ


OXFORD HIGH SCHOOL
శ్రీ సద్గురు


శ్రీ సద్గురు
సంగీత విద్వత్ గానసభ


OXFORD HIGH SCHOOL
శ్రీ సద్గురు


OXFORD HIGH SCHOOL
శ్రీ సద్గురు


OXFORD HIGH SCHOOL


OXFORD HIGH SCHOOL


OXFORD HIGH SCHOOL
శ్రీ సద్గురు


OXFORD HIGH SCHOOL
శ్రీ సద్గురు

# గాయత్రీ మహిళాసంగీత సన్మండలి, గుంటూరు.




27-10-2024న శ్రీమతి కస్తూరి కమలాదీప్తి గాత్ర కచేరి




26-10-2024న శ్రీ వివేక్ మోజికుళం గాత్ర సంగీత సభ












# గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో వాగ్గేయకార సంగీత మహోత్సవ దృశ్యావళి











9-11-2024 శ్రీ ముత్తుస్వామి దీక్షితర్ రచనలపై సోదాహరణ గాన రూపకాన్ని వినిపించిన విదుషి డా. వై. రమాప్రభ, హైదరాబాద్

# వేణుగాన విద్వాంసులు కామేశ్వరరావు కు పలువురు అభినందనలు



విజయవాడలో ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ సంగీత సంస్థవారు ఈనెల 3 న విజయనగరం పట్టణానికి చెందిన సీనియర్ వేణుగాన విద్వాంసులు మోడెకుర్తి వెంకట కామేశ్వర రావు యొక్క వేణుగాన కచేరి. ఏర్పాటు చేసి వారికి "సునాద వేణు వాద్యప్రవీణ" అనే బిరుదుతో సత్కరించారు. మోడేకుర్తి వెంకట కామేశ్వరరావు ప్రస్తుతం రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ లో సీనియర్ వేణుగాన అధ్యాపకులుగా సేవలందిస్తున్నారు. వారికి జరిగిన సన్మానం పట్ల అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి, విద్యార్థులు, అధ్యాపకులు డాక్టర్ పద్మప్రియ, శారద, శిరీష, వంశీకృష్ణ, రామ చరణ్, భానుహర్ష, బాలాజిస్వామి, రవికుమార్, కాళ్ళ నిర్మల, మహేశ్వర రావు, ఉమ, రంగాజి అభినందనలు తెలియజేశారు. అకాడమీ సభ్యులు డాక్టర్ డి.వి.శ్రీకాంత్, ఉసిరికల చంద్రశేఖర్ రావు, మేఘరాజ్ రాఠీ, కాపుగంటి రవి, డాక్టర్ రాదికారాణి, చిన వీరభద్ర రావు, పలువురు విద్వాంసులు, సంగీతాభిమానులు ప్రశంసించారు.

**గానకళ ప్రత్యేక ప్రతినిధి**

# ది సన్ స్కూల్లో శాస్త్రీయ సంగీత శిక్షణ ప్రారంభం......



పిల్లల్లో మానసిక స్థితి మెరుగుపడి క్రమశిక్షణ, నైతిక విలువలతో ఉన్నతముగా చదువుకోవలెనన్నా మన శాస్త్రీయ సంగీతం ఒక మార్గముగా భావించి రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ శాస్త్రీయ సంగీతాన్ని ది సన్ స్కూల్లో పాఠ్యాంశంగా బుధవారం ప్రారంభించింది. అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి మాట్లాడుతూ శాస్త్రీయ సంగీతం గొప్పతనం తెలుసుకొని సన్ స్కూల్ యాజమాన్యం దీనిని ప్రారంభించడం ముదావహం. దీనిని ప్రారంభించడం లో స్కూల్ డైరెక్టర్ అనిల్ కుమార్, జస్విన్, రంగా, ఇతర ఉపాధ్యాయులు అకాడమీ గౌరవాధ్యక్షులు డాక్టర్ డి.వి. శ్రీకాంత్, అకాడమీ ఇతర సభ్యులు అభినందనీయులు. ఇలాగే మిగిలిన పాఠశాలలో కూడా ప్రారంభిస్తే విద్యార్థులకు క్రమశిక్షణతో, నైతిక విలువలతో కూడిన విద్యను భావితరాలకు అందించగలం.

**గానకళ ప్రత్యేక ప్రతినిధి**

# ఘనంగా పద్మశ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు 131వ జయంతి





ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోషియేషన్, విజయనగరం 687వ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ ప్రఖ్యాత వయొలిన్ విద్వాంసులు పద్మశ్రీ డాక్టర్ వెంకటస్వామి నాయుడు 131వ జయంతి కొత్తపేట మండపం వద్ద గల సంస్థ కార్యాలయం ఆర్యసోమయాజుల కాశీపతిరావు స్మారక భవనంలో 7వ తేదీ సాయంత్రం జరిగింది. సంస్థ సభ్యులు, ధవళ సర్వేశ్వర రావు, మహేశ్వర రావు, విద్వాంసులు నాయుడు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రముఖ వయొలిన్ విద్వాంసుడు మావుదూరు సత్యనారాయణ శర్మ వయొలిన్ కచేరీ అందరినీ అలరించింది.

తమ కచేరిని నాటకురంజి వర్ణంతో ప్రారంభించి దీక్షితార్ కృతి శ్రీ మహాగణపతే నాట రాగంలో, త్యాగరాజ ఘనరాగ పంచారత్నాలలో ఒకటైన శ్రీరాగంలో ఎందరో మహానుభావులు, నిన్నువిన నవరస కన్నడ రాగం రూపకం తాళంలో, ప్రధానాంశంగా త్యాగరాజ కృతి నగుమోము అభేరి రాగం ఆదితాళం లో వాయించి చివరగా బృందావన సారంగ తిల్లానా వాయించి మంగళంతో ముగించారు. డాక్టర్ మండపాక రవి మృదంగంపై, సూర్యప్రసాదరావు ఘటం పై దీటుగా సహకరించారు.

ఇటీవల ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం నుండి టాప్ గ్రేడ్ వచ్చిన శర్మకు సన్మాన కార్యమం సంస్థ అధ్యక్షులు సర్వేశ్వర రావు, లతాకుమారి, పద్మావతీ శారద ఇతర సభ్యులు, సంగీతాభిమానుల చేతులమీదుగా ఘనంగా జరిగింది. శర్మ తన ప్రసంగంలో ప్రతీ ఒక్కరూ సంగీతం నేర్చుకోవాలని అభిలషించారు. వాళ్ళ నాన్నగారు మావుదూరు జగన్నాథ శర్మ దగ్గిర నుండి ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోషియేషన్ తో ఎంతో అనుబంధం ఉందని ఈ పరంపర ఇలా కొనసాగడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా విద్వాంసులను సత్కరించారు...

**గానకళ ప్రత్యేక ప్రతినిధి**



కైవార శ్రీ యోగినారేయణ దేవస్థానం కర్ణాటక లో శ్రీ కె.వి. బ్రహ్మానందం గాత్ర సభ. శ్రీ వి. శ్రీహరి– వైలన్, శ్రీ కె. భానుప్రకాష్–మృదంగం




## విదుషి శ్రీమతి సుందరీ జానకీరామ్‌కు సత్కారం

Senior Musician and Music Teacher, Guru Smt. Sundari Janakiraman garu is conferred the Title 'Shyama Sastry Sangeetha Ratna', Today, 12-November-24, at Sri Guruvayur Krishna Mandiram by Sanathana Sampradaya Sangeetha Bharathi (SSSB, Hyderabad) - SSSB is the blessed Sabha organizing Sri Shyama Sastry National Festival at Kanchipuram.

## ప్రముఖ కవి శ్రీ ఆవంత్స సోమసుందర్ జయంతి







16–11–2024 న ప్రముఖ కవి శ్రీఆవంత్స సోమసుందర్ జయంతి సందర్భంగా వారి స్వస్థలం పిఠాపురంలో శ్రీ సంగమేశ్వర సంగీత సమాఖ్య నిర్వహణలో జరిగిన విదుషి శ్రీమతి జి.అరుణ గాత్రసంగీతసభ జరిగింది. లంబోదరమవలంబే – కాంభోజి – రూపకం– మైసూర్ వాసుదేవాచారి, తెలిసిరామచింతన – పూర్ణచంద్రిక – ఆది తాళం – త్యాగరాజు, సామగానవినోదిని – హంసానంది – మిశ్రచాపు – లలిత దాసర్, నాదలోలుడై – కళ్యాణవసంత – రూపకం –త్యాగరాజు, వేంకటేశ – మధ్యమావతి – చౌకం త్యాగరాజు, కుఱై ఒంద్రుమ్ – రాగమాలిక – ఆదితాళం – సి. రాజగోపాలాచారి అంశాలను వినిపించారు.

విదుషి శ్రీమతి పంతుల రమ గారు వీరి గురువు గారు. ఇటీవలే కర్ణాటక సంగీత విభాగంలో 'ఏ' గ్రేడు పొందారు. సంగీత ప్రియులందరూ ఆమెకు అభినందనలు అందజేశారు. గానకళ వారికి శుభాభినందనలు అందజేస్తున్నది. ఈ కార్యక్రమంలో శ్రీ హెచ్.రామచరణ్ వైలన్ పై, శ్రీ ఎమ్.ఏడుకొండలు మృదంగంపై సహకరించారు. శ్రీ సోమసుందర్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు. కార్యదర్శి జి.ఎస్.కె.డి.వెంకటరావు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కుమారుడు శ్రీ శశికాంత్ శాతకర్ణి, డా.జి.సీతారామస్వామి తదితరులు ప్రసంగించారు.




వాడపల్లి వెంకటేశ్వర ఆలయంలో విద్వాన్ శ్రీభైరవభట్ల సుబ్రహ్మణ్య శర్మ వేణుగాన కచేరి. సర్వశ్రీ ఎమ్.నరసింహమూర్తి, కోటిపల్లి సూరిబాబు సహకారాలు.



17.11.2024 నాడు హైదరాబాద్ పద్మభూషణ్, డా.వర ప్రసాద్ రెడ్డి గారి ఇంట్లో శ్రీ శివరాం ప్రసాద్ గారిచే వ్రాయబడిన "సంగీత మూర్తి త్రయ వైభవం" అనే గ్రంధాన్ని ప్రవచన బ్రహ్మ శ్రీ చాగంటి కోటేశ్వరరావు గారు ఆవిష్కరించిన దృశ్యం.

## శ్రీ సద్గురు సంగీత విద్వత్ గానసభ, వరంగల్



43వ నెలవారీ సంగీత కార్యక్రమము లో భాగంగా ఆక్స్ ఫర్డ్ హైస్కూల్ వేదికగా తేది. 24-11-2024 నాడు కుమారి వైజర్స్ ప్రణతి గాత్రకచేరి వీనులవిందు గా జరిగింది శ్రీ చావలి శ్రీనివాస్ వయోలిన్ పై శ్రీ ఏడిద భీమశంకర్ మృదంగంపై సహకరించారు మొదటగా శ్రీ వైజర్స్ బాలసుబ్రహ్మణ్యం జ్యోతి ప్రజ్వలన తో సంగీత సభ ప్రారంభం అయింది సర్వశ్రీ పర్లపల్లి వెంకటరమణ, పర్లపల్లి సంగీత, ప్రొఫెసర్ వెనుకపల్లి తిరుపతయ్య, మహమ్మద్ లాయక్ హుస్సేన్, ఉమ్మడి లక్ష్మణాచారి, లాయర్ దేవులపల్లి శ్రీకాంత్, వేణుగోపాల్, త్రోవగుంట షణ్ముఖప్రియ, తాండ్ర మాధవి, మధులిక, గరిమళ్ళ వైదేహి, గౌతమి, శ్రీయ, వైష్ణవి తదితరులు పాల్గొని సభను జయప్రదము గావించారు.



27-10-2024 న రాజమండ్రి సంగీతలహరి సంస్థలో వీణాగాణం వినిపించిన శ్రీ చిట్టా కార్తీక్, శ్రీ యం. శ్రీధర్ మృదంగం, శ్రీ ఏ. అనిల్ కుమార్ ఘటం

# స్వరఝురి, విజయవాడ



ఆధ్వర్యంలో ది.24.10.24న సాయంకాలం 6.30గంటలకు సంస్థ కార్యాలయం లక్ష్మీభవన్, గాంధీనగర్, విజయవాడ లో కుమారి లంక తేజస్వి గాత్ర సంగీతసభ ప్రతిభావంతంగ జరిగింది.

**కుమారి తేజస్వి పాడిన అంశాలు:**

శహన ఆది తాళ వర్ణం; శ్రీ మహాగణపతి – గౌళ – మిశ్రచాపు దీక్షితార్; మనసు నిల్ప శక్తిలేకపోతే – అభోగి – అది –త్యాగయ్య; జనని నినువినా – రీతిగౌళ – మిశ్రచాపు–సుబ్బరాయశాస్త్రి; రాదా నా మీద దయ లేదా – హమీర్ కళ్యాణి – రూపకం–తిరుపతి నారాయణస్వామి; తెలిసి రామచింతనతో – పూర్ణచంద్రిక – ఆది –త్యాగయ్య; మీనాక్షి మేముదం దేహి – పూర్వికళ్యాణి – ప్రధాన అంశం–దీక్షితార్; ఓ రఘువీర – సామ – ఆది– రామదాసు అలరించాయి.





**వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో "మృదంగ విద్వన్మణి" కుమారి మండపాక నాగలక్ష్మి (ప్రిన్సిపాల్, విజయ శంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల, రాజమహేంద్రవరం) వారిని "లయ గంగా తరంగిణి" బిరుదుతో సత్కరించారు.**




త్యాగరాజ ఆరాధన ట్రస్ట్, విశాఖ లో విద్వాన్
**శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు**
గాత్ర సంగీత సభ 16.11.2024న ప్రతిభావంతంగా జరిగింది.
సర్వశ్రీ ఎస్.గణపతి, ఎస్.సుబ్రహ్మణ్యం సహకారం అందించారు వైలన్, మృదంగాలపై.

# కృతిరత్నావళి - 5




సంగీతవిద్వాంసులు, ప్రముఖ వైణికులు స్వర్గీయ డా. మంచాళ జగన్నాధరావుగారిచే స్వరసంకలించబడిన అనేక శాస్త్రీయసంగీత రచనలను కృతిరత్నావళి పేరుతో లాస్యఫైన్‌ఆర్ట్స్ నాలుగు సంపుటాలలో ముద్రించటం జరిగింది. ఇప్పుడు మరికొన్ని కీర్తనలను కృతిరత్నావళి – 5 అనే గ్రంథంలో పొందుపరచి సంగీతలోకమునకు సమర్పిస్తున్నాము. ఈ సంపుటంలో స్వర్గీయ డా. మంచాళ జగన్నాథరావుగారిచే స్వరసంకలనం చేయబడిన కర్నాటక సంగీత త్రిమూర్తులలో ఒకరైన శ్రీశ్యామశాస్త్రిగారివి, శ్రీ త్యాగరాజస్వామివారి శిష్యులైన శ్రీవీణకుప్పయ్యగారివి, మరియు శ్రీ సదాశివబ్రహ్మేంద్రసరస్వతి వారి కీర్తనలను ముద్రించటం జరిగింది. మేము ప్రచురించిన ఈ కృతిరత్నావళి – 5 గ్రంథం సంగీత విద్వాంసులకు, విద్యార్థులకు ఉపయోగపడుతుందని విశ్వసిస్తున్నాము. సంపాదకులు – నండూరి జోగులాంబ, నండూరి శివశంకరశర్మ, వాడ్రేవు సుబ్బారావు (late)

**పేజీలు – 309, ప్రతి వెల – రూ.300/**

**ప్రతులకు సంప్రదించవలసిన చిరునామా -**

**యన్.యస్.యస్. శర్మ,**

5-331, యస్. ఆర్. నాయక్ నగర్, ఐడిఏ జీడిమెట్ల, హైదరాబాదు 500 055

సెల్ నంబర్లు 9393761014, 7702844690, 9390354014 మరియు

**నవోదయ బుక్ హౌస్**

కాచిగుడా, హైదరాబాద్,

ఫోన్ 040 24652387, సెల్. 90004 13413

# సంగీత విద్వత్సభ (రి), కాకినాడ.

## 77వ వార్షికోత్సవ సంక్రాంతి గానసభలలో భాగంగా
## రాష్ట్ర స్థాయి గాత్ర, వీణా/వేణువు/వయోలిన్ వాద్య పోటీలు

**జనవరి 19వ తేది ఆదివారం 2025 సం ఉదయం 9 గంటల నుండి.**

**జూనియర్, సీనియర్ విభాగాలు:**

16 సంవత్సరముల లోపు బాలబాలికలు జూనియర్లు గాను, 17 సం. ల నుండి 26 సం. లోపు వారు సీనియర్లు గాను పరిగణింప బడుదురు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో నివసించే అభ్యర్థులే పాల్గొనడానికి అర్హులు.

**నిబంధనలు: జూనియర్ విభాగం:**

1. ఆది తాళ వర్ణం రెండవ కాలంలో పాడవలెను/వాయించవలెను.
2. మూర్తిత్రయం కృతులలో కనీసం ఇద్దరి కృతులు మరియు పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ గారి కృతి ఒకటి అందజేసి అందులో న్యాయనిర్ణేతలు కోరిన కృతిని పాడవలెను/వాయించవలెను.

**నిబంధనలు: సీనియర్ విభాగం:**

1. ఆది తాళ వర్ణం రెండవ కాలంలో పాడవలెను/వాయించవలెను.
2. మూర్తి త్రయం కృతులలో కనీసం యిద్దరి కృతులు మరియు పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ గారి కృతి ఒకటి అందజేసి అందులో న్యాయనిర్ణేతలు కోరిన కృతిని పాడవలెను/వాయించవలెను. తప్పని సరిగా రాగాలాపన, నెరవల్, స్వరకల్పన ప్రదర్శింపవలెను.

**బహుమతులు:**

**గాత్ర విభాగం:**

| **జూనియర్లు:** | **సీనియర్లు:** |
|---|---|
| ప్రథమ: ₹ 2,000/- | ప్రథమ: ₹ 4,000/- |
| ద్వితీయ: ₹ 1,500/- | ద్వితీయ: ₹ 3,000/- |
| తృతీయ: ₹ 1,000/- | తృతీయ: ₹ 2,000/- |

**వీణ /వేణువు /వయోలిన్ విభాగం:**

| **జూనియర్లు:** | **సీనియర్లు:** |
|---|---|
| ప్రథమ: ₹ 2,000/- | ప్రథమ: ₹ 4,000/- |
| ద్వితీయ: ₹ 1,500/- | ద్వితీయ: ₹ 3,000/- |
| తృతీయ: ₹ 1,000/- | తృతీయ: ₹ 2,000/- |

వేదిక: సూర్యకళా మందిరం, సినిమా రోడ్, మునిసిపల్ ఆఫీసు యెదురుగా, కాకినాడ

సంగీత గురువులకు నమస్కరిస్తూ, ఈ పోటీలకు మీ శిష్యులను పంపించ వలసిందిగా కోరి ప్రార్థిస్తున్నాము.

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు**

9441011668 కార్యదర్శి
9246049046 సహ కార్యదర్శి
9440149002 సహ కార్యదర్శి




సంగీత నాటక అకాడమీ, న్యూఢిల్లీ వారి ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువపురస్కారం అందుకొన్న
కళాకారులు మరియు నిర్వాహకులు.



కాకినాడ కు చెందిన నాట్యాచారులు శ్రీ బచ్చల
మల్లికార్జునరావు మేకప్ విభాగంలో బిస్మిల్లాఖాన్
యువపురస్కారం, కేంద్రసంగీత నాటక అకాడమీ
నుండి అందుకున్న దృశ్యం.



21-11-2024 న నర్సీపట్నం బ్రహ్మంగారి
సంస్మరణ ఉత్సవాలలో
సన్మానింపబడిన విద్వాన్ శ్రీ కె.వి. బ్రహ్మానందం



శ్రీ సద్గురు సంగీత విద్వత్ గానసభ రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా
సన్మానింపబడిన విద్వాన్ డా. వైజర్స్ బాలసుబ్రహ్మణ్యం.

Editor & Publisher : Ganakala, M.Venkatarao
30-1-29, Rangayyanaidu St, Kakinada - 1, Cell, 9441488721